ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**సోమవారం, ఫిబ్రవరి 25, 2008**
**నాలుగవ సమావేశం, సంపుటం 2 నంబరు 5**
**సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 4.**

**MONDAY, THE 25th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 2, NO.5**

**6 PHALGUN, 1929 SE**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### సోమవారం, ఫిబ్రవరి 25, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. సభా కార్యక్రమం ః
వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు).

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

4. సభా సమక్షంలో పెట్టిన పత్రం ః

5. ప్రకటన ః
పార్లమెంటు సభ్యులు శ్రీ ఉండవల్లి అరుణ్‌కుమార్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యల పై ముఖ్యమంత్రి ప్రకటన.

6. అనుబంధం.

* * * * *

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు**

**సోమవారం తేది 25 ఫిబ్రవరి, 2008**

**సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది .**

**(గౌరవ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానం వహించారు)**

**సభాకార్యక్రమం**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- సార్ adjournment ఒకటి ఇచ్చాము .

శ్రీ చేరుపల్లి శీతారాములు:- ఎయిడెడ్ టీచర్స్ సమస్య పరిష్కారం చేయాలని వాయిదా తీర్మానం ఇచ్చాం సార్.

శ్రీ రోశయ్య:- దీని మీద అంటే ఇప్పుడ నాగేశ్వర రావు గారు, వీరభద్రరావు మిగిలిన వారు చాలా మంది adjournment motion ఇచ్చారు . అందులో పార్లమెంటు మెంబరు ఉండవల్లి అరుణ్ కుమార్ స్టేట్‌మెంట్ చేశాడు అనేటటువంటి వార్తలు వచ్చాయి. ఇప్పుడే లోయర్ హౌస్‌లో కూడా ఇది ప్రస్తావనకు తీసుకువస్తే ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి ఒక మాట చెప్పారు. క్వశ్చన్ అవర్ కాగానే నేను స్టేట్‌మెంట్ చేస్తాను అని. ఇక్కడ కూడా నేను మనవి చేసేది క్వశ్చన్ అవర్ కానివ్వండి, ఇది మోస్ట్ సెన్సిటివ్ ఇస్యూ కాబట్టి గవర్నమెంటే వెంటనే క్వశ్చన్ అవర్ అయిన తర్వాత తమరి అనుమతితో ఇక్కడ కూడా స్టేట్‌మెంట్ చేస్తుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి:- గవర్నర్ స్పీచ్‌కి సంబంధించి క్వశ్చన్ అడిగినా రిప్లై రాలేదు. మేం 311 ఇచ్చినా అది అడ్మిట్ చేయలేదు. అక్కడ వాళ్లేమో నాలుగు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు . ముందు తక్షణమే ఎయిడెడ్ టీచర్లకు సంబంధించిన దానిమీద చర్చించాలి.

మిస్టర్ ఛైర్మన్:- రాంరెడ్డి గారు, మోహన్‌రెడ్డి గారు మీరిచ్చిన adjournment motion ను నేను డిస్ అలో చేస్తున్నాను ఎందుకంటే మీరు వినండి మీరు దేవాదుల గురించి ఇచ్చారు. ఒక్క మెంబరు ఒక్కటే ఇవ్వాలి మీరు రెండు ఇస్తారు. నేను 311 క్రింద కూడా ఎందుకు అలో చేయలేదంటే మార్చి మూడవ తారీఖు ఈ సబ్జెక్టు వస్తుంది, దాంట్లో డిస్‌కస్ చేయొచ్చు అని.

(అంతరాయం)

(సభ్యులు జి. ఓ. నం . 35 ను రద్దు చేయాలని నినాదాలు చేశారు.)

మిస్టర్ ఛైర్మన్:- అది కాదు స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు కూడా ఏమైనా మాట్లాడతారు. ఉండండి లక్ష్మణ్‌రావు గారు. మీ గుంటూరు మినిస్టర్ గారు ఉన్నారు, కొంచెం వినండి. మీ లీడర్ ఆఫ్‌ది అపోజీషన్‌తో మాట్లాడనే లేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మామూలుగా మీరు జి. ఓ. నం . 35 ను రద్దుచేయాలి అది సవ్యంగా లేదనే డిమాండ్‌తో వచ్చారు. నేను మనవి చేసేది ఏమిటంటే మనం బి.ఎ.సి లో కూర్చున్నప్పుడు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతనిచ్చి దాని మీద డిస్‌కశన్ పెట్టినాము . ఆ డిస్‌కశన్ ఫస్ట్ ప్రయారిటీ కింద పెట్టుకున్నాము. కనుక మీరు దాంట్లో థరోగా డిస్‌కస్ చేయండి, డిస్‌కస్ చేసిన తర్వాత గవర్నమెంట్ వైపునుంచి ఏ రకమైనటువంటి జవాబు వస్తుంది మీకు తృప్తికరంగా ఉంటుందా లేదా అనేది మీరు అప్పుడు విచారించి మీరు ఆయొక్క సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నం చేయండి. Adjournment motion దానికున్నటువంటి ప్రాధాన్యతను గుర్తు పెట్టుకోండి. జి. ఓ. నం . 35 కొంతకాలంగా అమలులో ఉంది. అది ఉపాధ్యాయ వర్గానికి బాధాకరంగా ఉంది . కనుక నేను మనవి చేసేదేమిటంటే రేపు డిస్‌కశన్‌లో మీరు మెయిన్‌లీ పొలిటికల్ పార్టీను ఆసక్తి ఉంటే ఇందులో రెండు నిమిషాలు మాట్లాడతారేమో కాని టీచర్స్ రిప్రజెంటేటివ్స్ ఎవరైతే ఉన్నారో, గ్రాడ్యుయేట్స్ రిప్రజెంటేటివ్స్ ఎవ వీరే ఎక్కువగా ఎవరైతే ఉన్నారో వీరే ఎక్కువగా పార్టిసిపేట్ చేస్తారు. మీకు సంపూర్ణమైనటువంటి అవకాశం కలిగిద్దామనే ఉద్దేశ్యంతో మిగిలిన కొన్ని సమస్యలు కొన్ని ఉన్నా ఎడ్యుకేషన్‌కి, రాంరెడ్డి గారు మిగిలిన వారు చెబితే ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చాం, కనుక ఆరోజు థరోగా డిస్‌కస్ చేయండి, మీ సలహాలు చెప్పండి గవర్నమెంటు నుంచి రిప్లై కూడా వినండి, ఇంకా కావలసి వస్తే తర్వాత మీ కోర్స్ ఆఫ్ ఆక్షన్ మీరు ఆలోచించండి .

శ్రీ బి.మోహన్ రెడ్డి :- అధ్యక్షా, వారు ఆమరణ నిరాహార దీక్షలో ఉన్నారు . 3 వ తారీఖు వరకు జరగరానిది జరిగితే గవర్నమెంటుకు ఇబ్బంది అవుతుంది మరియు మా వాళ్ల ప్రాణం పోతుంది, ఇది ఎంతవరకు న్యాయం? వయా మీడియా చర్చించండి.

శ్రీ కె. రోశయ్య:- దయచేసి వినండి గవర్నమెంట్ వైపునుంచే కాకుండా సభవైపు నుంచి మనమందరం కూడా కలిపి వారికి అప్పీల్ చేద్దాం. అంత తీవ్రమైనటువంటి రీతిలో వారు వ్యవహరించొద్దని, సమస్య పరిష్కారం కావాలి కాని ఒకరు ప్రాణార్పణం చేయడం సమస్యకు పరిష్కారం కాదు . మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం . ప్రభుత్వం మీ వాదనలు విని సాధ్యమైనంత వరకు ప్రభుత్వ వర్షన్ కూడా మీకు చెప్పి ఒక రకమైనటువంటి సముచితమైనటువంటి రీతిలో వ్యవహరించడానికి ప్రయత్నం చేస్తున్నాం . మీరు దయచేసి ఆలోచించండి ఒకేసారి ఒక సమస్య మీద పది మంది లేస్తేఎవరు మాట్లాడారో వినబడటం లేదు . ఒకరి తర్వాత ఒకరు మాట్లాడండి, ఛైర్మన్‌గారి అనుమతి కూడా తీసుకుందాం, గవర్నమెంటు వైపునుంచి మరొక్కసారి రిపీట్ చేస్తున్నాను. నేను ఎడ్యుకేషన్ గురించి థరోగా డిస్‌కస్ చేయండి In the meantime ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్నటువంటి వారు ఎవరైతే ఉన్నారో వారికి గవర్నమెంటు వైపు నుంచి, సభ వైపు నుంచి కూడా అప్పీలు చేద్దాం అలాంటి తీవ్రమైనటువంటి చర్య విరమించమని చర్చకు ఉన్నది కాబట్టి దయచేసి కో ఆపరేట్ చేయమని వారిని కూడా మీ ద్వారా కోరుతున్నాను .

శ్రీ పి. సుబ్బారెడ్డి:- మంత్రిగారు ఎడ్యుకేషన్ పాలసీని గురించి చర్చించే దానికి మాకేం అభ్యంతరం లేదు అని చెప్పాం . అది మూడవ తారీఖుకు పెట్టే పరిస్థితి. కానీ ఇప్పటికే అయిదు రోజుల నుంచి వాళ్లు ఆమరణ నిరాహర దీక్షలో ఉన్నారు. దయచేసి ఉన్నత విద్యాశాఖ మంత్రిని ఆ

యొక్క నిరాహార దీక్ష శిభిరానికి పంపించి ఒక హామీ ఇవ్వమనండి అని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. లక్ష్మణరావు:- సార్, రోశయ్య గారు ఒక ఎయిడెడ్ కాలేజీలో వారు చదువుకున్నారు. పెద్ద కాలేజీలు అనేకమైనవి ఉన్నాయి. 35 G.O గురించి వారికి అనేక సార్లు చెప్పాము. కనుక ఆమరణ నిరాహార దీక్షలో ఉన్నారు కాబట్టి మీరు ఈ రోజే ఏదో హామీ ఇవ్వ వలసిందిగా రోశయ్య గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య:- అయిదు, ఆరు సార్లు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించడం జరిగింది. ఇలాంటి సమస్య వస్తుందని ప్రభుత్వానికి కూడా చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు ప్రభుత్వం వైపునుంచి ఏం నిర్ణయం తీసుకోలేదు కాబట్టే ఇలాంటి కార్యక్రమం తీసుకు వచ్చింది. వాళ్ల ఉపావాస దీక్ష చేయబట్టి అయిదు రోజులు అయింది. పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నది. కాబట్టి ప్రభుత్వం చర్చకు అనుమతించవలసిందని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి:- అధ్యక్షా, 35 వ నెంబరు జి.ఓలో గవర్నమెంటు చెప్పిన వాదన చాలా బాధాకరంగా ఉంది. కార్పోరేటు కాలేజిలు మరిన్ని పెట్టాం కాబట్టి ఈ కాలేజీల్లో సీట్లు భర్తీ చేయాల్సిన అవసరం లేదని నిరాకరించారు అధ్యక్షా. ఇది పేద పిల్లలు చదువుకునేటటువంటి స్కూళ్లకు కార్పోరేటు సూళ్లకు పోటీ ఏంటి? అందువల్ల రోశయ్య గారు కూడా దయచేసి సీరియస్‌గా ఆలోచన చేసి ఈ 35వ నంబరు జి.ఓను withdraw చేయడానికి హామీ ఇవ్వమనండి. అంతే కానీ మేమేం గడ్‌బడ్ చేయాలని కానీ కార్యక్రమాలను డిస్ట్రబ్ చేయాలని కాదు.

ఉ.10.10

శ్రీ దాడి వీరభద్రరావు: బర్నింగ్ టాపిక్ సార్ ఇది. ఎందుచేత నంటే సుమారుగా 15, 20 సంవత్సరాల నుంచి కూడా అందులో ఉద్యోగాలు చేస్తూ, దీని మీద ఆధారపడివున్నారు. వీరికి రెగ్యులరైజేషన్ అవ్వదు అనేటువంటి అపనమ్మకం ఏ మాత్రం వున్నా వారు మరో సంస్థను చూసుకునేవారు. ఇప్పుడు వారు మరో చోటికి వెళ్లలేరు. ఇందులో continue చేయలేరు. అందుచేత humanitarian consideration లో ఆ జి.ఓ. ను ఇచ్చి exemption ఇచ్చి, posts అన్ని abandon చేశారు. ఆ abandon చేసినటువంటి పోస్టులను తిరిగి restore చేసి వారందరిని కూడా తిరిగి regularize చేస్తేనే తప్ప, ఉన్నటువంటి వారందరిని ఐదు సంవత్సరములు పూర్తి అయిన వారినందరిని regularize చేస్తేనే తప్ప వాళ్ల కుటుంబాలు చాలా ఇబ్బంది పడేటటువంటి పరిస్థితి వస్తుంది. కాబట్టి దీన్ని మళ్లీ ఎపుడో ఎడ్యుకేషన్ పై చర్చ వచ్చే వరకు ఆగకుండా మంత్రి గారిని రప్పించి దాని మీద తగినటువంటి పరిష్కారాన్ని ఏర్పాటు చేయాలని చెప్పమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత మాకు ఒక బాధ్యత కల్గినటువంటి ప్రజాప్రతినిధి భారత రాజ్యాంగ నిర్మాతని అవమానం చేసే లాగా మాట్లాడారు. తరువాత ఆ విషయమై సభ ప్రత్యేకంగా దాని గురించి చర్చించివున్నట్లయితే మనం కూడా గౌరవం ఇచ్చినటువంటి వారం అవుతాం.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావు గారు ఈ విషయం మీరు అడుగక ముందే మినిస్టరు గారు చెప్పారు. అక్కడ అసెంబ్లీలో కూడా question hour తరువాత statement ప్రభుత్వం తరుపున

ఇస్తారు. కాబట్టి question hour తరువాత ఇక్కడ వాళ్లు ఇస్తారు కదా. తొందరేమీ లేదు. it will be taken up. మీరు statement లేకుండానే గొడవ చేస్తున్నారు. కనీసం statement అన్న రాని.

శ్రీ దాడి వీరభద్రరావు: పార్లమెంటు సభ్యున్ని ఇప్పటికే అతని చేత రాజీనామా చేయించి వుంటే ఆ పార్టీకి చాలా బాగుండేది.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య అధ్యక్షా, దయచేసి పెద్దల సభ అనే మాట మరచిపోవద్దు మనం ఎవ్వరం కూడా. వీరభద్రరావు లాంటి వారు ఇట్లా మాట్లాడితే ఏలా. ఎవరిని సపోర్టు చేస్తున్నారని. నేను ఇక్కడ మాట్లాడానా, లేదు ఎవరన్న మాట్లాడారా. జరిగిన సం ఘటనను గురించి అక్కడ గూడా adjournment motion ఆవేదనపూరితంగా కొంత మంది సభ్యులు ఇస్తే, ముఖ్యమంత్రి గారు ఈ మాట చెప్పారు. question hour కాగానే immediateగా Speaker గారి పర్మిషన్‌తో statement చేస్తానన్నారు. ఇక్కడ కూడా అలాగే చేస్తానని చెప్పాను. దీన్ని, ఒకరిని మభ్యపెట్టడం కాని, ఒకరిని condemn చేయడం కాని లేదా మీరనట్లుగా ఇప్పటికే రాజీనామా చేసి వుంటే బాగుండేది అని, మీకు ఎన్నో వుంటాయి అసలు. ఆయనే కాదు, మొత్తం గవర్నమెంటు రాజీనామా చేసి వుంటే కూడా బాగుండేదని అంటారు.

(నవ్వులు)

మీ కోర్కెలు తీర్చలేము. అట్లా కాదు, నేను ఏమంటున్నా అంటే దయచేసి సున్నితమైనటువంటి సమస్యను జటిలం చేయ్యొబాకండి. ఇది ఒకరిని గురించి అగౌరవంగా ఇక్కడ ఒకరి తరువాత ఒకరు మాట్లాడి వారి గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేయొద్దు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాత. దేశమంత కూడా ఆయనను ఆదర్శమూర్తిగా, గౌరవనీయుడుగా, ఈ దేశానికి ఒక ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగాన్ని తయారుచేసిన మహానీయుడుగా అనుకుంటున్నాం, పూజిస్తున్నాం. ముఖ్యమంత్రిగారు statement చేస్తారు. ఈ కాసేపు ఓపిక పట్టకుండా, మీరు రాజీనామ చేయించి వుంటే బాగుండు అని, ఇవి అన్ని గూడా సార్, నేను ఏమంటున్నానంటే సభా సమయాన్ని దయచేసి గమనంలో పెట్టుకోండి. మనకున్న సమయాన్ని వృధా చేసుకోవద్దు. ఇప్పుడు జి.ఓ. 35 అన్నారు. మీరు కూడా మాట్లాడారు. జి.ఓ. 35 ను రద్దు చేస్తే మంచిదని చెప్పి వీరభద్రరావు గారు చెప్పారు. సార్, నేను అడుగుతున్నాను. జి.ఓ. 35 ఏ సంవత్సరంలో ఇచ్చారు?

(అంతరాయం)

2005లో మీ ప్రభుత్వము వచ్చినాకనే, మీ ప్రభుత్వంలోనే, యాదగిరి నీకు తెలియదు. వీరభద్రరావు గారికి తెలుసు. కొంచెం నీవు running commentary ఆపవయ్య బాగుండదు. (నవ్వులు) సార్, నేను ఒక మాట మనవి చేస్తున్నాను. డైరెక్టుగా వీరభద్రరావు గారిని అడుగుతున్నాను. మీరు పది సంవత్సరాలు ఈ రాష్ట్రములో పరిపాలన చేసినారు. ఈ పద్దతిని అంటే vacancy అయినటువంటి Aided Institutions లో ఎవరైనా రిటైరు అయినా, ఏ రకమైనటువంటి కారణంతో నైనా vacancy వస్తే, అది fill up చేయకూడదనేటువంటి జి.ఓ.ను ఎవరు ఇచ్చారు? ఎందుకు ఇచ్చారు ఆ రోజున. 1990లో కాంగ్రేసు ప్రభుత్వానికి అవకాశం కల్పించిన రోజున డాక్టర్ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. నేను ఫైనాన్స్, హయ్యర్ ఎడ్యుకేషన్ చూసేటువంటి సందర్భం . అప్పటి వరకు అంతకు ముందు వున్నటువంటి గవర్నమెంటు, ఈ aid ఏదైతే ఇస్తున్నారో కొన్ని Institutions కు cut చేసి 'no more aid' అనేటువంటి దృక్పథంతో వ్యవహరిస్తుంటే చెన్నారెడ్డి

గారు, నేను కలిసి విద్యావేత్తలందరితో కూడా మాట్లాడి, ఒక cut off date పెట్టేసి, subject to correction 1986 అనుకుంటాను. 1986 వరకు కూడా పని చేస్తున్నటువంటి institutions ఏవైతే వున్నాయో వాటికి మనం ఇద్దాం. తరువాత మనం ఇవ్వలేము అనే బావంతో నిర్ణయం తీసుకుని 126 కోట్ల రూపాయలు 'at one go', Government ఆనాడు ఆ పాత వాటికి అన్నిటికి ఇవ్వడం జరిగింది. కనుక ఇప్పుడు దరిమిలా ఒకటి కూడా allow చేయటం లేదు. వీరభద్రరావు లాంటి పెద్ద వారు, ఇది చాలా అన్యాయం . మీరు చేయకపోతే ఎట్లా. చేసి వుండాల్సింది అని అంటే, మీరు మిమ్మలని ప్రశ్న వేసుకొండి. పది సంవత్సరాలు మీరు గవర్నమెంటు లో వుండి ఈ రకమైనటువంటి నిబంధనలను ఎందుకు మార్చలేకపోయారు. మీరు మార్చి వుంటే, మీరు మార్చిన తరువాత, మేము వచ్చి ఏమైనా చేస్తే తప్పు.

(అంతరాయం)

సార్, పెద్దలు రామయ్య గారు మీకు కూడా మనవి చేస్తున్నాను. నేను మాట్లాడేటప్పుడు నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి. నేను మాట్లాడుతా. లేదు మీరే మాట్లాడుతామంటే మీ ఇష్టం.

(అంతరాయం)

శ్రీ డి.రామిరెడ్డి : సార్, క్రొత్తగా grant-in-aid అడగడం లేదు. కేవలం teachers vacancy భర్తీ చేయమని అడుగుతున్నాం.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: నాగేశ్వర రావు గారు ఇంకా మినిష్టరు గారు చెబుతున్నారు . కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు : మీరు మాట్లాడమని చెప్పారు. మాట్లాడేటప్పుడు కూడా మైకు ఇవ్వడం లేదు. ఇదొక అలవాటు అయినట్టుంది.

మిష్టర్ ఛైర్మన్: వీరభద్రరావు గారు, మీరు కొంచెం shivering తగ్గించుకోండి. వారు compelte చేయని. Let the Minister complete. సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు గారు మీరు కూర్చొండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇది question hour. Questions కు answers జరుగవల్సిన సమయం . కాని adjournment motions ఇచ్చారు. వాటికి ఒక్క మాటతో reply చెప్పి, next businessకు వెళ్లడం పరిపాటి. దీన్ని ఒక discussion క్రిందికి convert అవుతుంది. నేను జోక్యం చేసుకుని చెప్పింది, రేపు మీరు చర్చించుకునే సమయంలో చర్చించుకోవచ్చు. పైపెచ్చు ఎవ్వరైతే బయట ఆమరణ నిరాహార దీక్షలో వున్నారని చెప్పారో, వారికి సభ తరుపున, ప్రభుత్వం తరుపున కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి అంత కఠోరమైన నిర్ణయం తీసుకోవద్దు. మీరు కూడా సహకరించండి. మీ ఆమరణ నిరాహారదీక్ష విరమించుకోండి.

ఉ. 10.20

బైట కొందరు ఆమరణ నిరాహార దీక్షలో ఉన్నారని చెప్పారు. వారికి సభ తరపున, ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. అంత కఠోరమైన నిర్ణయం తీసుకోవద్దు. దయచేసి, మీరు కూడా సహకరించండి. ఉపాధ్యాయ ప్రతినిధులు శాసన సభలో చర్చించే అవకాశం ఉన్నపుడు వారు, మాట్లాడాలని

భావించిన మిగిలిన వారు కూడా స్పీకరు గారి నుంచి సమయం తీసుకుని మాట్లాడతారు. థరోగా చర్చించుకునే అవకాశం ఉంటుంది. ఇంతకాలం సభ జరిగింది, కొద్ది రోజుల్లో చర్చకు అవకాశం పెట్టు కుంటున్నాము. అందరినీ సహకరించమని అపీల్ చేశాను. అధ్యక్షా, నేను అనుకున్నది, నేను గాని, మిగిలిన వారు గాని అవకాశం తీసుకుని మాట్లాడేవారు ఇదివరలో. ఇప్పుడట్లా లేదు. ఒకరు మాట్లా డుతూ వుంటే పది మంది మాట్లాడుతున్నారు. అటువంటప్పుడు నేనేం మాట్లాడతాను? మీరు ఇది చెప్పండి అంటే నేను చెప్పగలిగిన స్థితిలో లేను. నేను అపీల్ చేసే స్థితిలో ఉన్నాను. మీకు, మీ ద్వారా బయట నిరాహార దీక్ష చేస్తున్న వారికి కూడా అపీల్ చేస్తున్నాను. ఈ సమస్య మీద మేము ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నాం, దీన్ని తేలిస్తే తప్ప ఇలా కంటిన్యూ చేస్తాము అని చెప్పడం ప్రజాస్వామ్యంలో ధర్మం కాదు. ప్రభుత్వంతో అవకాశం తీసుకుని చర్చించుకోవచ్చు. ఒకవేళ ఆ తర్వాత కూడా ఇంకా వారికిష్టం వచ్చిన కార్యక్రమం తీసుకోవచ్చు. నేను కాదనడం లేదు. అవకాశం లేదంటే ఎట్లా?

తర్వాత, రాజేంద్రప్రసాద్ గారు కాబోలు, మమ్మల్ని తిడుతున్నారన్నారు. తిట్టడానికి, మాట్లా డటానికి చాలా తేడా వుందండీ. వీరభద్రరావు గారు విద్యాధికులు, వారంటే నాకు బాగా గౌరవం. వారిని ఒకటే అడిగేను, మీరున్న 10 సంవత్సరాలలో దీనిని సరిదిద్ది వుండవచ్చు కదా అని. ఎందు కంటే, ఇది దారి తప్పి పోతోందని వారు ఆవేదన వెలిబుచ్చితే, మీరు మీ పీరియడ్‌లో చేసి వుంటే బాగుండేది, అసలిప్పుడు ఆ సమస్యకు అవకాశం ఉండేదే కాదుకదా అన్నాను. అంతకు మించి ఇదేమీ తిట్టడం కాదు. గౌరవప్రదంగా చెప్పిన మాట. ఇంతకు మించి దయచేసి, నేను రిక్వెస్టు చేస్తున్నాను. ఇంతటితో దీనిని వదలిపెట్టి నెక్స్ట్ కార్యక్రమం తీసుకుంటే, సభ సజావుగా జరగడానికి అవకాశం ఉంటుంది.

లక్ష్మణ రావు గారు, ఒకరిద్దరు అడిగేరు, శ్రీనివాస్ గారుంటే పంపించండీ అని. నేను ఆ హౌస్ నుంచి వస్తున్నాను. నేను వారిని అక్కడ కూడా చూడలేదు. అక్కడ గాని ఇక్కడ గాని ఎక్కడ ఉన్నారో చూస్తాను. కాని, పంపిస్తాను అని హామీ ఇవ్వలేను. ఎందుకంటే ఇక్కడ ఉన్నాడో లేడో తెలి యదు. అయినా మాట్లాడటానికి ప్రయత్నం చేస్తాను. In the mean time ఆయన చెప్పినా, నేను చెప్పినా, ప్రభుత్వం తరపున ఒకటే అపీల్. మీరు దీక్షను విరమించి చర్చను చేసుకోడానికి మంచి వాతా వరణం కల్పించండి. చర్చ చేసుకుందాం. చర్చ తర్వాత మీకు తృప్తి కలగకపోతే, మీరు చేసే నిర్ణయం గాని, ఆందోళన గాని, మీరు చేపట్టే పంథా గాని ప్రజాస్వామ్యంలో ఎవడూ చెయ్యి పెట్టి, గోడ కట్టి అడ్డు కోడు. కాబట్టి దయచేసి మీరు కోఆపరేట్ చేయండి. మీరు కూడా నచ్చజెప్పాలి. వారక్కడ ఎంత మంది కూర్చున్నారో, నలుగురో ఐదుగురో తెలియదు. అమూల్యమైన వారి ప్రాణాల్ని ఈ సమస్య కోసం అర్పిస్తామని వారనడం న్యాయం కాదు. వారిని మీరు కూడా ప్రోత్సహించకూడదు. వారికి సలహా చెప్పి, మాటల ద్వారా సమస్యని పరిష్కరించుకుందాం, అనేక ఇతర పద్ధతులున్నాయి అని నచ్చ జెప్పి, మేము అపీల్ చేస్తున్నాం, వారి దీక్షను విరమించేలా చూడాల్సిన బాధ్యత మీ మీద కూడా ఉంది. నేను వ్యక్తిగతంగా కూడా కోరుతున్నాను. ప్రతి మెంబర్నీ కోరుతున్నాను. Use your influence. వారి చేత విత్‌డ్రా చేయించండి. మాట్లాడుకుందాం.

డా. కె. నాగేశ్వర్ : ఒకసారి అవకాశం ఇవ్వండి. అధ్యక్షా, మినిస్టరు గారి ఉపన్యాసం విన్నాం. రోశయ్య గారంటే మాకు గౌరవం. అధ్యక్షా, మేము అడుగుతున్నది, మేము వచ్చి ఏడాది అయింది. ఏనాడైనా నేను సభాకార్యకలాపాలను అడ్డుకున్నానా? ఈ రోజు ఎందుకింత ఆవేదనతో అడ్డుకుంటున్నాం? 311 కింద 5 రోజుల క్రితం ఇచ్చేము. మీరు పట్టించుకోలేదు. రిజెక్టు చేశారు. 3వ తారీఖున చర్చ అంటున్నారు. వారు నిరాహారదీక్షలో కూర్చున్నారు. 3వ తేదీ వరకూ ఏ మొఖం పెట్టుకుని వారిని వదులుకోమని చెప్పాలి? సమస్య పరిష్కారం అయిందని విరమించుకోమని చెప్పాలా? మేము ప్రోత్సహిస్తున్నామంటున్నారు. మేము కాదు. జీవో 35 మీద మొండివైఖరితో ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది.

MR. CHAIRMAN: You are making a speech. Please take your seat. No body will give reply. I got your point. You are repeating what Mr. Ram Reddy, Ramaiah and others said. రామిరెడ్డి గారు చెప్పిందీ, రామయ్య గారు చెప్పిందే మీరు రిపీట్ చేస్తున్నారు. సుబ్బారెడ్డి గారు, మోహనరెడ్డి గారు చెప్పారు. పాయింట్ ఏమిటంటే, మీరు అడిగేరు. హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారితో మాట్లాడతామన్నారు. ఈ రోజు వారి సబ్జెక్టు, గ్రూపు లేదు. రేపుంది. లొయర్ హౌసులో వారు ఉన్నారో లేదో చూసి మాట్లాడతామంటే మీరు కొంచెం బ్రీతింగ్ టైము కూడా ఇవ్వకపోతే ఎట్లా? I dont agree with you. There is no reason or force in your speech. కొంచెం టైమివ్వండి. మినిస్టరు గారు హౌసులో లేరంటున్నారు. You try to understand.

శ్రీ డి. రామిరెడ్డి : ఈవేళ గాని, రేపు గాని చర్చ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వండి.

MR. CHAIRMAN: Certainly. Certainly.

శ్రీ కె. రోశయ్య : మినిస్టరు గారుంటే I will request him మీ మాట గాను, నా మాట గాను, నలుగురినీ పిలిచి మాట్లాడమని. ఈ సమస్యకి ఒక అరగంటో, గంటో కూర్చుని మాట్లాడితే అయిపోతుందని నేను అనుకోను. వేరియస్ ఇష్యూస్ కాంప్లికేటెడ్‌గా ఉన్నాయి. దీనికి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ కూడా ఉంటుంది. ఇక్కడ చర్చ చేసుకున్నాక, డిపార్టుమెంటుతో, ఉన్నత విద్యాశాఖా మంత్రితో, ఇంకా ఎవరైతే అవసరమవుతారో వారితో కూర్చుని ఎట్లా సార్టవుట్ అవుతుందో అనేది ' వే అవుట్ ' చూడాలి. అంతేగాని మీతో మాట్లాడి ఏదో లేచి వెళ్లిపోయామనే మాట వస్తే, దానికి విలువ అట్టే ఉండదేమో ఆలోచించండి.

శ్రీ డి. రామిరెడ్డి : ప్రిలిమినరీగా మాట్లాడమనండి.

శ్రీ కె. రోశయ్య : రామిరెడ్డి గారూ, మీకు గాని, మిగిలిన స్నేహితులకు గాని ప్రిలిమినరీగా అనే భావన ఉంది కాబట్టి, దానిని గౌరవించి, వారికి కబురు పెడతాను. వారెక్కడున్నా సరే, ఒకవేళ ఆయన ఏ క్యాంపుకేనా వెళ్లివుంటే, చెప్పలేను. సిటీలో ఉంటే, ఈవేళ గానీ, రేపు గానీ, ఎవరెవరితో కలవాలో మీరే చెప్పండి. మిమ్మల్ని పిలిచి మాట్లాడతాను. Only teacher MLCs. Not others.

మిస్టర్ ఛైర్మన్ : రేపు ప్రిలిమినరీ డిస్కషన్ జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : మా మీద ఆరోపణలు చేశారు. లాస్ట్‌టైమ్ తెలుగుదేశం పార్టీ హయాములో ఇటువంటివి ఏవైనా ఉంటే, ఓన్లీ కానిస్టిట్యూటెడ్ కమిటీస్ ద్వారా ఎపాయింట్‌మెంట్ చేయడానికి ఈ జీవో రిలాక్స్ చేస్తూ, కొంతమందికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందండి. కొంతమందిని ఎపాయింట్ చేయడం కూడా జరిగింది ఎయిడెడ్ ఇనిస్టిట్యూషన్సులో కూడా. ఇంకా మిగిలిపోయినవి ఏవైనా ఉంటే, ఎన్నికల సందర్భంలో మీరు ఉపాధ్యాయ ప్రతినిధులకు చెప్పి, వాళ్లు చేయలేకపోయినవి మేము చేస్తామని ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చారు మీరు. కాబట్టి మీకది ఆబ్లిగేటరీ.

మిస్టర్ ఛైర్మన్ : ఈ రోజు గాని, రేపు గాని ప్రిలిమినరీ డిస్కషన్ పెట్టుకుందామన్నారుగా.

శ్రీ కె. రోశయ్య : మీకు సంతృప్తికరంగా సమాధానం రానపుడు మళ్లీ పిలవమని చెప్పనక్కర్లేదు. అంతే కదా?

(సర్వశ్రీ డి. రామిరెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ, చుక్కా రామయ్య, సిహెచ్. సీతారాములు, డా.కె. నాగేశ్వర్, కె.ఎస్. లక్ష్మణరావు సభ నుంచి వాకవుట్ చేశారు.)

ఉ. 10.30

(అంబేద్కర్‌ని అవమానించిన ఉండవల్లిపై చర్యలు తీసుకోవాలి అని సభ్యులు నినాదాలు చేశారు.)

మిస్టర్ ఛైర్మన్ : మీరు వినడానికి సిద్ధంగా లేరు. స్టేట్‌మెంట్ ఇస్తామని అంటున్నా మీరు shouting చేస్తున్నారు. It is very bad.

(అంతరాయం)

ఛైర్మన్ : అక్కడ ఇచ్చారు, ఇక్కడ ఇచ్చారు. ఏమిటండి ఇది. రాజ్యాంగం లో ఇలా అరవాలని ఉందా. ఏమిటండి ఇది. స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు కదా.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యత కల అంశం. దీనిపై చర్చిస్తారా? చర్చించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నా కష్టమే. ఇవ్వమని అన్నా కష్టమే. ఏమిటండి ఇది. There must be some ,limit and understanding. అక్కడ శాసనసభలో కూడా క్వశ్చన్ అవర్ తరువాత గవర్నమెంటే ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తామని అంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌ని వాయిదా వేసి చర్చిద్దామండి.

(అంబేద్కర్‌ని అవమానించిన ఉండవల్లి పై చర్య తీసుకోవాలని కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

మిస్టర్ ఛైర్మన్: సభ జరగరాదన్నది మీ ఉద్ధేశ్యమా? మీరు సభ జరుగకుండా అడ్డుకొంటున్నారు. స్టేట్‌మెంట్ ఇస్తామని గవర్నమెంట్ ముందుకు వచ్చినా కూడా మీరు సాంప్రాదాయాలకు విరుద్ధంగా సభని ఎట్లాగైనా అడ్డుకోవాలని చేయడం బాగాలేదు. The House is adjourned for ten minutes.

Then the House adjourned at 10-32 a.m. for 10 minutes.

ఉ.10.50

తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉదయం 10.55గం. లకు సమావేశమైంది.
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

**సభాకార్యక్రమం**
**వాయిదా తీర్మానం అనుమతి గురించి (కొనసాగింపు)**

( సర్వశ్రీ వై. వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, పి. యాదగిరి, పల్లె రఘునాథ రెడ్డి, కె. లక్ష్మణ రావు, వి. వరద రామారావు, శ్రీమతి మసాల పద్మజ మరియు కొందరు తెలుగు దేశం పార్టీ సభ్యులు ఛైర్మన్ గారి వెల్‌లోకి వచ్చి కూర్చుని" భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ గారిని అవమానించిన పార్లమెంటు సభ్యులు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారిని డిస్మిస్ చేయాలి", "భారత రాజ్యాంగ నిర్మాతకు న్యాయం చేయాలి" అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ ఛైర్మన్: శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు గారూ, మనం శాలరీలు తీసుకుంటున్నాం . డి.ఎ. తీసుకుంటున్నాం కనీసం మినిమం జస్టిస్ చేయాలి కదా?

(అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు అధ్యక్షా, మేం కూడా వాయిదా తీర్మానం పంపించడం జరిగింది. Whether it may be taken up for discussion or not, is a different question. But Sir, the Institutions will continue and they will continue to flourish. They will go on. They will go on whether we will be here or not. So, మరింత ఔన్నత్యం కలిగించడానికి , దానిని కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. కాబట్టి హౌస్‌ను నడిపించాల్సి ఉంది. లేకపోతే ఇబ్బంది పడతామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, ఉండవల్లి అరుణకుమార్ గారు రాజ్యాంగ నిర్మాతపై వ్యాఖ్యానం చేశారు. వారిని అవమానపరచే విధంగా మాట్లాడారు. దానిపై చర్చ జరుగుతున్నది. వారు ఆ విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు. గౌరవనీయులు రోశయ్య గారు ఒక మాట చెప్పారు. కాబట్టి తర్వాత అనౌన్సు చేస్తాం అన్నారు కాబట్టి, వారి మాటలను గౌరవించి మిత్రులు ఊరుకుంటే మంచిది. సభను నడిపితే మంచిదని నా అభిప్రాయం .

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ అంబేద్కరు గారంటే అందరికీ గౌరవం ఉంది. ఈ రోజు పెద్దలు రోశయ్య గారు స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. ముఖ్యమంత్రి గారు వచ్చాక దానిపై ఒక నిర్ణయం చెబుతామని కూడా వారు అన్నారు. సభను సక్రమంగా నడపవలసిందిగాను, అందుకు సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.00

(అంబేద్కర్‌ని అవమానించిన ఉండవల్లిని సస్పెండ్ చేయాలి, రాజమండ్రి యం.పి ఉండవల్లిని సస్పెండ్ చేయాలనే నినాదాలు చేస్తూ, టి.డి.పి నాయకులు వెల్‌లోకి వచ్చి బైటాయించారు)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు కూడా వారి ఆలోచనలు వారు చెప్పారు. మరొకసారి రియిటరేట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు అక్కడ చేస్తానన్నారు, అక్కడ కాగానే, ఇక్కడకు వచ్చి దాని మీద స్టేట్‌మెంట్ ఇస్తారు. నేను ఏమంటున్నాను అంటే, మన సోదరమణి గాని మిగిలి సభ్యులు గాని అంబేత్కర్‌ను అమానించిన ఉండవల్లిని డిస్‌మిస్ చేయాలంటున్నారు. సరే మీకు తెలుసు రాజ్యాంగం. కాని అంబేత్కర్ గారు శాసన సభలో ఇట్లా (వెల్‌లో క్రింద) కూర్చోమని ఎక్కడా చెప్పలేదే. ఇలా కార్యాక్రమాలను అడ్డగోలుగా ............(మైక్ కట్ అయినది).

(టి.డి.పి నాయకులచే అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, మేము చెప్పినట్లే నడవాలి శాసన సభలు అనడం, ఇది అంబేత్కర్‌ని అవమానపరచడం కాదు ఇది.

(అంబేత్కర్‌ని అవమానించిన ఉండవల్లిని సస్పెండ్ చేయాలి, రాజమండ్రి యం.పి ఉండవల్లిని సస్పెండ్ చేయాలనే నినాదాలు చేస్తూ, టి.డి.పి నాయకులు వెల్‌లోకి వచ్చి నిలబడి నినాదాలు చేయసాగారు)

మిష్టర్ ఛైర్మన్ః మీరు స్టేట్‌మెంట్ ఇవ్వమని అడిగారు. వారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అక్కడ అసెంబ్లీ జరుగుతుంది, అసెంబ్లీలో కూడా క్వచ్చన్ హవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అక్కడ క్వచ్చన్ హవర్ తరువాత ఇస్తామంటే ఒప్పుకున్నారు కదా, అసెంబ్లి జరుగుతుంది, ఏమిటండి ఇక్కడ ప్రత్యేకత.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఒక జాతీయ పార్టీగా, బాధ్యత కలిగిన పార్లమెంట్ సభ్యులు. అందరూ అభిమానించే ఒక రాజ్యాంగ నిర్మాతను అవమాన పరిచేలా మాట్లాడారు. ఇవ్వాళవరకు వారు సవరించుకోలేదు, ఇప్పటికే ఆయన మీద తగిన చర్య తీసుకొని ఉంటే, రాష్ట్రంలో ఈ అలజడి ఉండేది కాదు. క్వచ్చన్ హవర్‌ను ప్రక్కన పెట్టైనా ఈ అంశానికి ప్రయారిటీ ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః మీ అడ్జెర్న్మెంట్ మోషన్ వచ్చింది. స్పెషల్ మోషన్ వచ్చింది. అన్నీ చెప్పాను నేను. అక్కడ అసెంబ్లీలో కూడా విచారించుకుంటే, క్వశ్చన్ హవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అక్కడ స్టేట్‌మెంట్ కూడా ఇంకా రాలే దు. స్టేట్‌మెంట్ వచ్చే వరకు కొంచెం సేపు ఉండమంటే, మనం ఈరోజు పని చేయడానికి జీతం తీసుకున్నాం, డి.ఏ తీసుకున్నాం, క్వశ్చన్ హవర్ కానివ్వండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, డిఫామెట్రీగా మాట్లాడినందుకు యం.పిగారి మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటారేమే మంత్రిగారిని హామీ ఇవ్వమనండి.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు**

మిస్టర్ ఛైర్మన్ః వీరభద్ర రావుగారు స్టేట్‌మెంట్ రాకముందే, క్వశ్చన్స్ తరువాత క్లారిఫికేషన్స్, ఒపీనియన్ బాగాలేదండి. There is a procedure. స్టేట్‌మెంట్ ఇవ్వమంటే, స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు కూర్చోండి.

All the questioned are deemed to have been answered and all the papers are deemed to have been placed on the table of the House.

**సభాసమక్షంలో ఉంచిన పత్రము**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken as its meeting held on 22nd Feb, 2008.

(అంబేత్కర్ అవమానించిన ఉండవల్లిని డిస్‌మిస్ చేయాలనే నినాదాలు చేస్తూ, టి.డి.పి నాయకులు వెల్‌లోకి వచ్చి నిలబడి నినాదాలు చేశారు)

మిస్టర్ ఛైర్మన్ః యాదగిరి స్లోగన్ వీరుడు.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః అధ్యక్షా, మొన్న 23వ తేదీనాడు ఉండవల్లి అరుణ్‌కుమార్‌గారు, రాజమండ్రిలోని నగరపాలక సంస్థలో వారి మధ్య జరుగుతున్న వాగ్వివాదములో. నిన్న నాదగ్గర టేప్స్ కూడా తెప్పించి ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఆ సందర్భంగా దురదృష్టం బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని అమలు పరచడం అని స్పష్టంగా చెప్పాడు. భారత రాజ్యాంగ నిర్మాత, ఆయన

వ్రాసినటువంటి, పెట్టినటువంటి ఈ దేశానికి భిక్ష రాజ్యాగం. ఆ రాజ్యాంగం మీద ప్రమాణ స్వీకారం చేసి, పార్లమెంట్‌లోకి అడుగుపెట్టి, నగరపాలక సంస్థలో ఆయన వ్రాసిన రాజ్యాంగం దురదృష్టకరమని ఉండవల్లిగారు చేసిన ప్రకటన ఆయన యం.పిగా పోవడం దురదృష్టకరమని, మేము ఈరోజు రెండు కోట్లమంది దళితులమ భావిస్తున్నాము.

ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటినుంచి కూడా దళితులు లేకుండా కాంగ్రెస్ పార్టీ లేదు. దానిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడకుండా, ఈ రోజు సభలో వంద అంశాలు రావచ్చు. క్వశ్చన్ హవర్‌ను కూడా దానిని ప్రక్కన పెట్టండి. ఈ అంశం మీద చర్చ జరగాలి. At the same time చర్చ జరిగే క్రమంలో అంబేద్కర్‌ని సొమ్ము చేసుకోవడం కోసం, దళితులను చీల్చిచెండాడినటువంటి తెలుగుదేశం పార్టీకి ఎలాంటి అధికారం లేదని కూడా నేను చెప్పదలచుకున్నాము. ఇది పద్ధతి కాదు, Ambedkar is not the commodity in the market, I am telling my dear colleagues . పార్టీగా, ఇక్కడున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని, లేకపోతే ఎవరైనా సరే ఇక్కడ దీనిమీద సమాధానం చెప్పాలి. సమాధానం చెప్పే క్రమంలో చర్చకూడా జరగాలని నేను మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: ప్రతిభా భారతి గారిని స్పీకర్‌గా చేసి, స్పీకర్ స్థానంలో కూర్చోపెట్టింది తెలుగుదేశం.

MR.CHAIRMAN: I have to adjourn the house now. I am forced to adjourn the House for half an hour. I am leaving now.

(The House then adjourned for Half-an – hour at 11-08 a.m.)

మ.12.30

(The House was re-assembled at 12.35 P.M, with the Hon'ble Chairman in the chair.)

ప్రకటన

**పార్లమెంటు సభ్యులు శ్రీ ఉండవల్లి అరుణ్‌కుమార్ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ప్రకటన**

MR. CHAIRMAN:- Hon'ble Chief Minister will make a statement.

డా. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారు తేది 23.02.2008న రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలపై ప్రకటన.

తేది 23.02.2008 న ఉదయం 11 గంటలకు రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ సమావేశం ప్రారంభమైంది . మధ్యాహ్నం సుమారు గం. 12.15 నిమిషాల ప్రాంతంలో గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్‌గారు సమావేశానికి హాజరు అయ్యారు . ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ జరుగుతుండగా మధ్యాహ్నం 1.00 గంటల సమయంలో 8వ

వార్డు కార్పోరేటరు శ్రీ వర్రే శ్రీనివాసరావు ఇందిరమ్మ కో ఆర్డినేషన్ మరియు మానిటరింగ్ కమిటీల ఏర్పాటుపై చర్చిస్తూ, అసలు కమిటీ ఏర్పాటు అధికారం ఎవరిది? మేము ఇచ్చిన పేర్లు కాకుండా వేరే పేర్లు ఎందుకు వేశారు? అని ప్రశ్నించారు . తరువాత 50వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ బూరా రమేష్ ప్రసాద్ లేచి అసలు వార్డు కమిటీలు ఏర్పాటు చేసే అధికారం ఎవరిది? కమీషనర్‌కు ఆ అధికారం ఎవరిచ్చారు? అంటూ వాదించడం ప్రారంభించారు . అసలు చర్చించవలసిన బడ్జెట్ విషయాన్ని వదిలి, ఇందిరమ్మ వార్డు కమిటీల విషయమై కార్పోరేటర్లు గొడవ చేస్తూ కౌన్సిల్ సమావేశం సక్రమముగా నడవనీయని పరిస్థితులలో, గౌరవ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ లేచి కమిటీల ఏర్పాటు ఎవరు చేయాలి అని మున్సిపల్ కమీషనర్‌ని ప్రశ్నించారు . ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిషనరే ఏర్పాటు చేయవలసి ఉన్నది అని చెప్పిన మీదట గౌరవ పార్లమెంటు సభ్యులు, కార్పోరేటర్లను ఉద్దేశించి "వార్డు కమిటీలు ఏర్పాటు చేసే అధికారం కమిషనర్‌కు ఎక్కడిది అంటే దానికి మనమేం చేస్తాం . అది మీ దురదృష్టం అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయనకు ఆ అధికారం సంక్రమించింది . ఆ అధికారం ప్రకారమే కమిషనర్ చేశారు. అంతే కాని మీరు గొడవ చేస్తున్నట్లుగా మనకు అధికారం లేదు అని అన్నారు".

మ.12.40

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి, ముఖ్యమంత్రి: ఈ విషయంలో గౌరవ పార్లమెంటు సభ్యులు రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్‌ను అవమానిస్తూ గానీ, అగౌరవ పరుస్తూగానీ వ్యాఖ్యానించలేదు. "కమిషనర్ అధికారాన్ని ప్రశ్నిస్తున్న కార్పోరేటర్లకు సమాధానంగా - అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారమే అధికారులకు అధికారాలు వచ్చాయి. మీ దురదృష్టవశాత్తు ఈ విషయంలో మీకు కాకుండా కమిషనర్‌కే అధికారం ఉంది అని అన్నారు."

కానీ, అయన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ 16వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ యార్లగడ్డ శేఖర్‌లేచి "అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయటం దురదృష్టమా " అంటూ గౌరవ ఎం .పి. గారిని ప్రశ్నించారు. దానికి గౌరవ ఎం .పి. గారు నేను అన్నమాటల్ని వక్రీకరించొద్దు, నేను కమిషనర్‌కు వచ్చిన అధికారాలు రాజ్యాంగం ప్రకారం వచ్చాయన్నాను గానీ, అంబేద్కర్‌గారు రాజ్యాంగం వ్రాయటం మన దురదృష్టమనలేదు - అని చెప్పి వారి సీటులో కూర్చొన్నారు. అంతటితో ఈ గొడవ సద్దుమణిగిపోగా, అనంతరం సుమారు 40 ని.ల పాటు గౌరవ ఎం .పి. గారు వివిధ విషయాలపై కార్పోరేటర్లతో చర్చించి, గం . 1.40 ని.ల ప్రాంతంలో లంచ్‌బ్రేక్ ఇవ్వటంతో సమావేశము నుండి వెళ్లిపోయారు. ఇది జరిగినటువంటి వాస్తవం .

అధ్యక్షా, ప్రభుత్వం నుంచి ఇచ్చిన స్టేటుమెంటు ఇది. ఇందులో ఒకటి గమనించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఎక్కడే గాని దురదృష్టం అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయటం అని ఎక్కడా లేదు. context వక్రీకరించి, ఒక కుట్రలో బాగంగా వుండవల్లి అరుణ్ కుమార్ గారి పైన ప్రత్యేకంగా బురద చల్లే ప్రయత్నం తప్ప మరొకటి కాదు ఇది అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. మొన్ననే అధ్యక్షా, ఈ హౌస్‌లో మీరే ఒక example కోట్ చేసారు. రామునితో కపివరుండిట్లనెను అని చదవాల్సిన మాట, రాముని తోక పివరుండిట్లనెను అని చదివారట.

మిస్టర్ ఛైర్మన్: అని వాల్మీకి చెప్పాడంట.

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, అన్నిటికంటే ప్రధానంగా, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ లోని కమిషనర్, రాజేంద్ర ప్రసాద్ అనే ఒకరు గడచిన ఆరు మాసాల క్రితం అక్కడ కమిషనర్‌గా ఆయన నియమింపబడ్డాడు. ఆ కమిషనర్ గారు ఒక దళిత వర్గానికి సంబంధించిన వారు. ఆయన కమిషనర్‌గా ఆరు మాసాల నుంచి అక్కడ నియమింపబడ్డ రోజు నుంచి కూడా, ఆయనను తెలుగు దేశం పార్టీకి సంబందించిన మెజారిటి సభ్యులు, ఆ కార్పోరేషన్‌లో మెజారిటి తెలుగు దేశానికి వుంది. ఆ సభ్యులు చాలా రకాలుగా హింసిస్తున్నారు. ప్రతి చోట, ఎప్పుడు ఏవిధమైన చిన్న అవకాశం వచ్చినా కూడ ఆయనను ఏదో ఒకరకంగా ఇబ్బంది పెట్టడమే ఒక బాగంగా పెట్టుకున్నారు. ఒక ధ్యేయంగా పెట్టుకున్నారు. తీరా విషయమేమంటే ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేస్తుంది. ఇందిరమ్మ గ్రామాల్లో కానివ్వండి. చిన్న మున్సిపాలిటీల్లో అయితే ఇందిరమ్మ వార్డు కమిటీలు కానివ్వండి. కార్పోరేషనులో అయితే ఇందిరమ్మ డివిజన్ కమిటీలను ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీలన్నింటిలోనూ కూడా ప్రభుత్వము స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఈ కమిటీలను గ్రామాలలో అయితే first stageలో అయితే MDOలు పేర్లను identify, నామినేట్ , చేస్తారు. పట్టణాల్లో అయితే మున్సిపల్ కమిషనర్ కాని, కార్పోరే షన్‌లో అయిన కూడా కార్పొరేషన్ కమిషనర్ గాని సెలెక్టు చేయడం వారి బాధ్యత. ఈ కమిటీలకు సంబందించి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కాబట్టి ఆ మున్సిపల్ కమిషనర్ ఆ సెలెక్టు చేసే ప్రక్రియ మొదలుపెట్టాడు. దాని ప్రకారం ఆ డివిజన్ కార్పొరేటరు, he is the Chairman of this committee. రాజ్యాంగ స్ఫూర్తికి ఏమాత్రం విరుద్ధం లేకుండా డివిజన్ ఛైర్మన్ అక్కడ డివిజన్ కార్పొరేటరు అక్కడ ఛైర్మెన్ గా వుంటాడు, కమిటీకి. మిగిలిన నలుగురినో, ఐదుగురినో కమిటీకి మెంబర్లను సెలెక్టు చేసి, ఎంపికచేసి, నామినేట్ చేసే బాధ్యత, ఈ మున్సిపల్ కమిషనర్ మీద వుంటుంది. ఈయన ఎంపికచేసిన తరువాత ఈ సెలెక్టు చేసిన పేర్లను జిల్లా కలెక్టర్ల ద్వారా ఇన్‌ఛార్జి మంత్రులకు పంపిస్తారు, ultimate గా In charge Minister who finally approves the list. Division కు సంబందించిన కార్పొరేటరు ఛైర్మన్‌గా మిగిలిన నలుగురు, ఐదుగురిని సభ్యులుగా ఎంపిక చే యాలనో వాళ్లల్లో ఒకరు డ్వాక్రా గ్రూపులకు సంబందించిన సభ్యులు ఒకరుంటారు, మరొకరు రాజీవ్ యువ శక్తి గ్రూప్‌కు చెందిన వారు ఒకరుంటారు, మరొకరు సామాజిక స్పృహ వుండి బలహీన వర్గాలకు సంబందించి ప్రత్యేకంగా కొంత పని చేస్తున్నావాళ్లు ఒకరు వుంటారు, దళితులు, ఆ వర్గానికి చెందిన వారు మరొకరు వుంటారు. ఆ విధంగా, ఈ కమిటీలను ఎంపికచేసే ఏర్పాటు మున్సిపల్ కమిషనరు గారు చేశారు. నీవు ఏ విధంగా చేశావు. వాటిలో, ఆ డివిజనుకు సంబంధించిన కార్పొరేటరును నేనైతే, నాకు ఎలెక్షన్సులో వ్యతిరేకంగా పోటీ చేసినవాళ్లను, నాకు వ్యతిరేకంగా పని చేసిన వాళ్లను ఏ విధంగా దీంట్లో నీవు ఎంపిక చేశావని చెప్పి, అందరూ మూకుమ్మడిగా దాడి చేశారు. నిన్న గాక మొన్న రాజమండ్రిలో actual గా బడ్జెట్ క్లియర్ చేయడానికి ఏర్పాటు చేసిన సమావేశం అది. బడ్జెటు జోలికి పోకుండా కేవలం మూకుమ్మడిగా దాడి చేసి ఒక దళితుడైన మున్సిపల్ కమిషనరును తీవ్రంగా విపరీతంగా ఇబ్బంది పెడుతున్న సమయంలో, అరుణ్ కుమార్ గారు జోక్యం చేసుకొన్నాక, ఈ పై విధమైన సంభాషణలు జరిగాయి. విషయం అయితే మధ్యాహ్నం ఒకటి, ఒకటింబావు ప్రాంతములో ఇదంతా జరిగిపోయింది. దాని తరువాత కూడా ఒక 16 వ డివిజన్ కార్పొరేటరు, యార్లగడ్డ శేఖర్ లేచి, అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయటం దురదృష్టమా అని గౌరవ ఎం .పి.ని ప్రశ్నిస్తే, దానికి గౌరవ ఎం .పి. గారు నేను అన్న

మాటల్ని వక్రీకరించొద్దు నేను కమిషనరుకు వచ్చిన అధికారం రాజ్యాంగం ప్రకారం వచ్చాయని అన్నాను గాని, అంబేద్కరు గారు రాజ్యాంగం రాయటం మన దురదృష్టం అని అనలేదు అని clarification ఇచ్చిన తరువాత, accepted and every thing is o.k. తరువాత ఏ సమస్య లేదు. దాని తరువాత 40 నిమిషాలు మిగిలిన విషయాలనుగురించి మాట్లాడుకోవడం జరిగింది. తరువాత మద్యాహ్నం కూడా కొంత సెషన్ జరిగింది. దానికి ఎం .పి.గారు పోయినట్టులేదు. But, మద్యాహ్నం కూడా సెషన్ జరిగినట్టుంది. రాత్రి ఎనిమిది గంటల వరకు కూడా మళ్లీ ఈ సమస్య ఎక్కడ ప్రస్తావించబడలేదు. కాని రాత్రి ఎనిమిది గంటల ప్రాంతం నుండి ఇది మొదలు పెట్టబడ్డది. ఆ రాజమండ్రికి సంబందించిన తెలుగు దేశం పార్టీ నేతలు మీటింగు అయిపోయిన తరువాత వాళ్లు, ఈ రాష్ట్రానికి సంబందించిన రెండు ప్రదాన ప్రతిపక్ష పార్టీకి ఎక్కడపడితే అక్కడ వత్తాసు పలుకుతున్న రెండు పత్రికలకు సంబందించిన ప్రతినిధులు, వారితో పాటు ఈ టివికి సంబందించిన ప్రతినిధులు వీళ్లందరూ కూడా కలిసి ఒక కుట్ర పన్ని, ఏదో ఒక విధంగా ఉండవల్లి అరుణ్ కుమార్ గారిని పూర్తిగా unpopular చేయాలి, ఎంత మనిషి అతను. రామోజీరావు గారిపైనే ఆయన మార్గదర్శికి సంబందించిన మూడు వేల కోట్ల రూపాయలు ప్రజల దగ్గర నుంచి పూర్తిగా రూల్సుకు వ్యతిరేకంగా వసూలు చేసి ఈయన, he has done a grave financial irregularities అనేది ప్రజలందరి దృష్టికి తీసుకువస్తాడా, ఏదైనా ఈయననూ కుట్ర చేసైనా కూడా ఇతని మీద బురద చల్లే ప్రయత్నం చేయాలని చెప్పి వీళ్లందరూ కలిసి, కుట్ర పన్ని చేసిన కార్యక్రమం తప్ప మరొకటి కాదు అని మనవి చేస్తున్నాను.

మ. 12.50

అధ్యక్షా, అరుణ్‌కుమార్ గారు ప్రత్యేకంగా నాకు ఆయనతో గడచిన 28-30 సంవత్సరాలుగా పరిచయం. ఆయన ఎటువంటి సామాజిక స్పృహ ఉన్నవాడంటే, నాకు ఇంతకు ముందు కూడా తెలుసు, ఈవేళ రాజమండ్రి ఎమ్మెల్యే ఇంకొకటి చెప్పారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ గారి సమీప బంధువు తన స్వంత మేనత్త కుమార్తె మాలిని అనే ఒక అమ్మాయి ఒక ఎస్.సి. అబ్బాయి వై. బాబూ రావు అనే అబ్బాయిని పెళ్లి చేసుకుంటే, ఆ పెళ్లి చేసుకున్న తర్వాత ఈయన అగ్రవర్ణానికి సంబంధించి నప్పటికీ, కులాంతర వివాహం చేసుకున్న ఈ ఇద్దరినీ వారి మేనత్త కుటుంబం దూరంగా పెడితే, అరుణ్‌కుమార్ గారు వారికి అన్ని విధాలా సహాయ పడి, వారిద్దరినీ ప్రయోజకుల్ని చేసి, వారికి ఉద్యోగాలూ అన్నీ కల్పించి, వారిని ఆర్థికంగా నిలబడేట్టు చేసి, వారి కుటుంబాన్ని, తల్లినీ, బిడ్డనీ కలిసేలా చేసిన వ్యక్తి. నాకు అంతకు ముందు కూడా తెలుసు. ఈ రోజు మా రాజమండ్రి ఎమ్మెల్యే చెప్పాడు. తన కూతురు విషయంలో కూడా ఒక బలహీన వర్గానికి చెందిన వ్యక్తితో తను దగ్గరుండి వివాహం జరిపించాడు. గతంలో తెలియదు. ఈ వేళ నాకు తెలిసింది.

అరుణ్‌కుమార్ గారి విషయంలో నాకు ఒక్కరికే కాదు. ఆయనంటే తెలిసిన ప్రతివారికి ఆయనంటే, ఎంత సామాజిక స్పృహ ఉన్నవాడో తెలుసు. చమత్కారి. బాగా మాట్లాడగలిగిన వాడు. మంచి వాక్శుద్ధి కలిగిన వాడు. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా సోనియా గాంధీ గారు మాట్లాడినపుడు ట్రాన్స్ లేట్ చేయాల్సివస్తే, ఈ రాష్ట్రంలో చేయగలిగిన వాడు అరుణ్‌కుమార్ గారు ఒక్కరే. అలనాడు నెహ్రూ గారికి, ఇందిరాగాంధీ గారికి పి.వి. నరసింహారావు గారు అనువాదం చేసే వారు. వారు మంచి వాక్శుద్ధి కలిగిన వారు. ఆ విధంగా ఇందిరాగాంధీ గారి తర్వాత రాజీవ్ గాంధీ గారు ఎప్పుడు ఇక్కడకు

వచ్చినా, నేను పి.సి.సి. అధ్యక్షుడిగా ఉన్నపుడు 1984 లో అనుకుంటాను, నేను రాజీవ్ గాంధీ గారికి ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ, రాజమండ్రి ప్రాంతంలో నా గొంతు బొంగురుపోతే, నేను ట్రాన్స్‌లేట్ చేయలేని పరిస్థితిలో అరుణ్‌కుమార్ గారిని ట్రాన్స్‌లెట్ చేయడానికి ఏర్పాటు చేశాము.

MR.CHAIRMAN : I was there.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఎంత బాగా ట్రాన్స్‌లేట్ చేశాడంటే, అప్పటి నుంచి రాజీవ్ గాంధీ గారు బ్రతికున్నంత కాలం ఆయనే ట్రాన్స్‌లేట్ చేశాడు. ఆఖరుకి విశాఖపట్నంలో రాజీవ్ గాంధీ గారి చివరి మీటింగులో కూడా ఆయనే ట్రాన్స్‌లేట్ చేశాడు నాకు తెలిసినంత మటుకు. రాజీవ్ గాంధీ గారి తర్వాత కాంగ్రెసు పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారు ఎప్పుడు ఇక్కడకు వచ్చినా, ఆమె హైదరాబాదుకు మొదటిసారి వచ్చినపుడు మటుక్కి, నన్ను ప్రత్యేకంగా ట్రాన్స్‌లేట్ చేయమన్నారు. ఆ తర్వాత ఎప్పుడు సోనియా గాంధీ గారు వచ్చినా Arun Kumar is the only translator. No one else. ఎవరు ట్రాన్స్‌లేట్ చేద్దామనుకున్నా, నేను వద్దని, నాకు తెలిసినంత వరకూ అరుణ్‌కుమార్ గారు బాగా ట్రాన్స్‌లేట్ చేయగలడు, మంచి వాక్శుద్ధి కలిగిన వాడు అని చెప్పాను, చెబుతూనే ఉన్నా. Translation is an art. It is an art and he can do it very well. ఊరికే మక్కికి మక్కి ట్రాన్స్‌లేట్ చేయడం కాదు. బాగా మాట్లాడగలిగిన మంచి చమత్కారి. కొంచెం ఎక్కువ చమత్కారానికి పోయి చిన్న సమస్యని తెచ్చుకున్నాడు.

ఆంధ్రభూమి (దినపత్రిక) బాగా రిపోర్టు చేసింది ఫిబ్రవరి, 23 న. లోకల్‌గా వచ్చింది. (చదివేరు) చిక్కులు తెచ్చిన ఉండవల్లి చమత్కారం. వాక్చాతుర్యానికి, చమత్కారానికి పేరొందిన రాజమండ్రి ఎం.పి. అరుణ్‌కుమార్ గారు ప్రస్తుతం ఆ చమత్కారం కారణంగానే చిక్కుల్లో పడ్డారు. శనివారం జరిగిన రాజమండ్రి నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల పనితీరును ఉద్దేశిస్తూ, అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దుమారం రేపుతున్నాయి. ఇందిరమ్మ మానిటరింగ్ కమిటీలో సభ్యుల నియామకంలో కార్పొరేషను ఉద్యోగుల పనితీరు కాంగ్రెసు నేతలు సూచించిన విధంగానే ఉంటున్నాయని తెలుగుదేశం కార్పొరేటర్లు నిరసిస్తున్న సమయంలో వారు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నారని, అందులో వారి తప్పిదమేమీ లేదని అరుణ్‌కుమార్ గారు పేర్కొన్నారు. అయితే ఎటువంటి విశేషణాలూ లేకుండా సాధారణంగా వ్యాఖ్యానించడానికి బదులుగా, ఇంతమటుక్కి చెప్పి ఉంటే బాగుండేది కాని, ఎటువంటి విశేషణాలూ లేకుండా సాధారణంగా వ్యాఖ్యానించడానికి బదులుగా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని దురదృష్టవశాత్తు అధికారులు అమలు చేయవలసి వస్తోంది అని చమత్కారంగా ఏదో అన్నారు. ఈయన కూడా లీడర్ కదా. Hearsay writing. ఈ వ్యాఖ్యలపై అక్కడే ఉన్న దళిత కార్పొరేటర్ యార్లగడ్డ శేఖర్ తీవ్రంగా స్పందించి, ఉండవల్లి వ్యాఖ్యలను ఖండించారు. పలువురు ఎస్‌సి నేతలు సైతం ఈ వ్యాఖలను తీవ్రంగా ఖండించారు. ఇదంతా సమావేశంలో లేని ఒక రిపోర్టరు రాసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంటే తనకు, తమ పార్టీకి అపారమైన గౌరవం అని, తాను ఎప్పుడూ అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడలేదని, రాజమండ్రి ఎం.పి. అరుణ్ కుమార్ గారు చెప్పారు. ఇది వారి క్లారిఫికేషన్. శనివారం రాజమండ్రి నగర పాలక సంస్థ సమావేశంలో ఇందిరమ్మ మానిటరింగ్ కమిటీలో నియామకాలు జరిపే అధికారాన్ని కమిషనర్‌కు ఎవరు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ సభ్యుడు శ్రీ వర్రే శ్రీనివాసరావు పదే పదే గట్టిగా అరు

స్తున్నపుడు దురదృష్టం, అంబేద్కర్ రాజ్యాంగం వల్లే చట్టాలు వచ్చాయి. చట్టాలకు అనుగుణంగానే జీవోలు వచ్చాయి. దాని ప్రకారమే అధికారులు నడుచుకుంటారు అని తాను చేసిన వ్యాఖ్యలకు కొంత మంది విపరీతార్థాలు తీయడం దురదృష్టం అని, తాను ఉపయోగించిన సందర్భానికి అంబేద్కర్ వంటి మహనీయుడు రాజ్యాంగం రాయడం దురదృష్టం అని కాదని అన్నారు. ఇది క్లారిఫికేషన్. దురదృష్టం అని తాను ఉపయోగించిన సందర్భానికి అంబేద్కర్ వంటి మహనీయుడు రాజ్యాంగాన్ని రాయడం దురదృష్టం కాదని అన్నారు. తాను ఉపయోగించిన దురదృష్టం అనే పదానికి అలా పెడార్థం ఆపాదించడం న్యాయం కాదని అన్నారు. అంబేద్కర్ పట్ల తనతో సమానంగా ఎవరికైనా గౌరవం ఉంటే ఉండవచ్చును గానీ, తనకంటే ఎక్కువ గౌరవం ఎవరికీ ఉండదన్నారు. అంబేద్కర్ గురించి అనేక సందర్భాలలో తాను మాట్లాడిన సీడీలు ఉన్నాయని అన్నారు.

అధ్యక్షా, అరుణ్‌కుమార్ గారు గడచిన 20-25 సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీలో సుశిక్షితుడైన సైనికుడు. కాంగ్రెసు పార్టీ ట్రైనింగ్ క్యాంపుల్లో బాగా మాట్లాడే వ్యక్తి. He was a teacher. Trainer. Faculty member. అధ్యక్షా, కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వాళ్ల రాజకీయాలలోకి రాకముందు సోషల్ స్టడీస్, సోషల్ సైన్సెస్‌లోను, నేర్చుకున్న విషయాలలోను సాంఘిక స్ఫూర్తి, సామాజిక స్ఫూర్తి, సామాజిక న్యాయం చదువుకోవడమే కాకుండా, కాంగ్రెసు పార్టీలోకి వచ్చిన తర్వాత ట్రైనింగ్ క్యాంపుల్లో మొట్టమొదటగా నేర్పించేది ఈ సామాజిక స్ఫూర్తి, సామాజిక న్యాయం. సమాజంలో పేద వర్గాలకు సంబంధించిన సంక్షేమానికి ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టాలి అని. మరీ ముఖ్యంగా అంబేద్కర్ విషయంలో మహాత్మా గాంధీ గారికి వారు అత్యంత సన్నిహితులు. జవహర్‌లాల్ నెహ్రూ గారికి అత్యంత సన్నిహితుడు. జవహర్‌లాల్ నెహ్రూ గారే మహాత్మా గాంధీ గారి ఆలోచన ప్రకారం రాజ్యాంగ రచనకు, డ్రాఫ్టింగ్ కమిటీకి ఛైర్మన్‌గా చేశారు.

అధ్యక్షా, ఈ రోజు మనతో బాటు స్వాతంత్ర్యం వచ్చిన వారు కారు పాకిస్తాన్ గాని, బంగ్లాదేశ్ గాని. అక్కడ ప్రజాస్వామ్యం అంతగా వేళ్లూనుకొనకుండా పోయింది. మన దేశంలోనే ప్రజాస్వామ్యం అంతగా వేళ్లూనుకుంది. మన దేశంలోనే ప్రతి 5 సంవత్సరాలకు చట్టబద్ధంగా ఎన్నికలు జరగడం, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వారు అధికారం కోల్పోవడం, మరొకరు అధికారం లోకి రావడం. దీని కంతటికీ కారణం మొట్టమొదటిది రాజ్యాంగం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన రాజ్యాంగాన్ని రచించింది అంబేద్కర్ గారు. మరీ ముఖ్యంగా అంబేద్కర్ గారు దళితులకు ప్రత్యేకమైన గుర్తింపు నివ్వాలని, ఆర్థికంగా వారిని సమాజంలో ముందుకు తీసుకురావాలనే ఆలోచనను అప్పుడే చేసింది కాంగ్రెసు పార్టీ. మహాత్మా గాంధీ గారి ఆలోచనే కాంగ్రెసు పార్టీది, అరుణ్ కుమార్ గారిదీ కూడా. ఆ విధంగా, అంబేద్కర్ గారిని ఏ విధంగానూ తక్కువ చేసే ఆలోచన వారికి లేనే లేదని మనవి చేస్తున్నాను.

మ. 1.00

అంతే కాకుండా, అరుణ్‌కుమార్ గారు ప్రత్యేకంగా బాగా మాట్లాడిన, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి. తన సొంత కుటుంబ వ్యవహారంలో,,దళితులతో పెళ్లి చేయించడం వల్ల అతని స్వభావం ఏమిటో అర్థమౌతుంది. అటువంటి విషయాన్ని మీరు మర్చేపోయి, కేవలం మీరు రాజకీయం చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ సభ ద్వారా ప్రజలందరికి తెలియాలి. ఈ సమస్యపై ఈ రోజు

శాసనసభలో అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని తెలుగుదేశం, సి.పి.ఐ. లు ఇచ్చాయని అనుకొంటాను. స్పీకర్ గారిపై అనుచిత పదజాలంతో మాట్లాడినందువల్ల తెలుగుదేశం పార్టీకి సంబంధించిన దయాకరరావు గార్ని సభ నుండి బయటకు పంపించడం, దాని తరువాత, మళ్లీ మిగిలిన తెలుగుదేశం పార్టీ సభ్యు లంతా అబ్జక్షన్ చేస్తూ, పోడియం దగ్గరకు రావడం వల్ల, ఇష్టమున్నా లేకపోయినా వారందర్ని సభ నుండి బయటకు పంపించాల్సి వచ్చింది అధ్యక్షా. కానీ మేము ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేప్పుడు తెలుగుదేశం పార్టీ వారు సభలో నేడు లేరని, వారున్నప్పుడు రేపు అయినా మాట్లాడదామని తొలుత అనుకొన్నాము. కానీ, ఇటువంటి దురభిప్రాయాలు ప్రజల్లో పోవడానికి అవకాశం లేకుండా చూసుకోవాల్సిన భాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఇస్యూ సెన్సిటీవ్ అయినందున, అందులో అరుణ్‌కుమార్ గారు 'నేను ఆ విధంగా అనలేదు, ఏఒక్కరైనా నేనుఆ విధంగా నేను పొరపాటున అన్నానని అనుకొంటే, నేను క్షంత వ్యుణ్ణి అని ఆయన ఓపెన్‌గా' అన్నారు. దీనికి సంబంధించి టి.వి. 9లో తనేదో మాట్లాడుతూ, ఇంకా కూడా ఎంత దూరంగా పోయి అన్నారంటే అధ్యక్షా.... ఈ విషయం పేపర్‌లో కొంత డిస్టార్టెడ్ వర్షన్ వచ్చింది. ఆ డిస్టార్టెడ్ వర్షన్‌ని చూసి, మా పార్టీకి సంబంధించిన చాలా మంది దళిత శాసనసభ్యులు కానీ, పార్లమెంట్ సభ్యులు కానీ దీనిపైన రియాక్ట్ అయ్యారు. ఆ విధంగా రియాక్ట్ అయిన వారిలో మా సాంబయ్య గారు ఒకరు. ఆయనతో నిన్న సాయంత్రం టి.వి. 9 వారు ఫోన్‌లో మాట్లాడించారు. ఆయన ఫోన్‌లో మాట్లాడినప్పుడు, వీరి సంభాషణల్లో ఈ విషయం ప్రస్తావనకు తీసుకు వచ్చి, మీకు ఏమైనా దీని గురించి అనుమానంగా ఉంటే, మీరు గానీ, లేకపోతే దళిత నాయకులు ఏ ఒక్కరైనా గానీ, రాష్ట్రంలో లేక మన హౌజ్‌లో గవర్నర్‌గారు నామినేట్ చేసిన జూపూడి ప్రభాకర్ రావు గారు.. సభలో కనపడలేదు.

మిస్టర్ ఛైర్మన్ : సభలో ఆయన ఉన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : కారం శివాజి గారు మరొక మాల మహానాడు దళిత నాయకులు ఉన్నారు. లేదూ, మాదిగల గురించి పోరాటం చేస్తున్న కృష్ణ మాదిగ లాంటివారు ఉన్నారు. రాజేశ్వర రావు గారు కూడా బాగా పోరాటాలు చేస్తూ ఉంటారు. ఇటువంటి వారు, మీరే ఎవరైనా ఐదారుగురు వచ్చి, అన్ని విషయాలూ మీరే గమనించండి, యింక్వైరీ చేసుకోండి అన్నారు. ఇంత చెప్పిన తరువాత కూడా, ఈ విధంగా నేను మాట్లాడిన మాటలు డిస్టార్టెట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇది రాజకీయంగా కుట్ర జరుగుతోంది. దీనికి సంబంధించిన ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటిగా మీరే రండి. మీరే వచ్చి చూసి యింక్వైరి చేయడండి, నేను ఏమైనా తప్పు చేశాను అంటే, నేను ఎటువంటి శిక్ష వేసినా సిద్ధపడతాను. నేను స్వీకరించడానికి సిద్ధం అన్నారు. రాజీనామా చేయమని శిక్ష వేసినా దాన్ని భరిస్తాను. వెంటనే రాజీనామా చేస్తాను అన్న విధంగా ఆయన మాట్లాడారు. ఆయన ఆ విధంగా మాట్లాడిన తరువాత, ఇప్పుడే ఆ విషయాలు కూడా శాసన సభలో సాంబయ్య గారు ప్రస్తావిస్తూ, మేము ముందుగా పేపర్‌లో చూసో, లేక మా దగ్గరకు ఎవరైనా వచ్చి అన్న మాటలను వినో, నిజంగానే ఏదో పొరపాటు జరిగిందని అనుకొన్నాను. సరే, మాకు తెలిసి అరుణ్‌కుమార్ అటువంటి వాడు కాడు, అయినా కూడా ఏదో పొరపాటు జరిగిందని అనుకొన్నాను. వెంటనే నేను (సాంబయ్య) రెస్పాండ్ అయిన మాట వాస్తవమే. కాని అరుణ్ కుమార్‌గారు ఆ విధమైన ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చిన తరు వాత, పలు విషయాలన్ని ముఖ్యమంత్రి గారు హౌజ్‌లో చెప్పిన తరువాత, ఆయన రియాక్ట్ అయ్యారు. దీని విషయంలో కేవలం తెలుగుదేశం పార్టీనో, మరొకరో రాజకీయం చేస్తున్నారే తప్ప మరొకటి కాదని

చెప్పి ఆయన అనుకొంటున్నట్లుగా సభలో చెప్పారు. అందుకనే నేను మనవి చేస్తున్నాను, ఇటువంటి సెన్సిటీవ్ ఇస్యూలని దయచేసి రాజకీయాలు చేయవద్దండి. దీని వల్ల పెద్ద పెద్ద సమస్యలు వస్తాయనే విషయాలు మనం చూసే ఉంటాము. పొరపాటుగా ఉన్నట్లుండి ఒకరి ఫీలింగ్స్ హర్ట్ అయిన ప్పుడు, వెంటనే రెస్పాండైతే దాని వల్ల ఏవైనా అనర్థాలకు దారితీయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి నేను సభ్య సమాజాన్ని, గౌరవ సభ్యులందర్ని కోరుతున్నాను. రోజూ చిన్నవి, పెద్దవి చేసు కొంటూనే ఉంటాము. కానీ ఇటువంటి సెన్సిటీవ్ ఇస్త్యూలను రాజకీయం చేయడంబాగాలేదు. కాంగ్రేస్ పార్టీకి సంబంధించి ఒక ముఖ్యమైన సభ్యుడు అరుణ్ కుమార్ గారు. ఆయన బాగా గట్టిగా ఈనాడు రామోజీరావు గార్కి సంబంధించిన మార్గదర్శి చిట్స్, ఫైనాన్స్‌లోచాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నా యని బాగా ఎక్స్‌పోజ్ చేశాడు. ఈనాడు, ఈ టివి, ఆంధ్రజ్యోతి, తెలుగుదేశం పార్టీకిగానీ అరుణ్ కుమార్ అంటేనూ, కాంగ్రేస్ పార్టీ అంటేనూ బాగానే కోపం ఉంటుంది. కానీ, కోపం ఉన్నా కూడా, ఇటువంటి వాటిల్లో ప్రదర్శించకూడదు. ఇలాంటివి చాలా ఉంటాయి. అవి రాజకీయాలు చేసుకోండి కానీ, ఇటువంటి సెన్సిటీవ్ ఇస్యూలను రాజకీయాలు చేయవద్దని కోరుతున్నాను. ఎక్కడైనా కూడ ఏ భాషలో అయినా వాచ్యార్థం, నాకైతే తెలుగు బాగా రాదు.

(సభ్యులు శ్రీ పి. సుధాకరరెడ్డి గారు వాక్‌చాతుర్యం అని అందించారు.)

వాక్ చాతుర్యం కాదు. అంతవరకు వస్తుంది లేవయ్యా తెలుగు. ఏ భాషలో అయినా... ఒక తెలుగు పండితుడు వ్రాసి ఇచ్చాడు. వాచ్యార్థం వచనానికి అర్థం అనుకొంటాను. వాచ్యార్థం, వ్యంగ్యార్థం అనె రెండు అంశాలు ఉంటాయి. వచనానికి నేరుగా వచ్చే అర్థము, వ్యంగ్యానికి వచ్చే అర్థము అని రెండు ఉంటాయి. అనే రెండు అంశాలు ఉంటాయి. సుబ్బారెడ్డి నీవు కూడా తెలుగు పండితుడివే. ఓ.కే. కార్పోరేటర్‌పైన అరుణ్‌కుమార్ వ్యంగ్యంగా మాట్లాడారు. కానీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌గారి పైన కానే కాదు. ఎంపి. తన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకొన్నారు. ఎక్కడైనా, ఎవరివైనా ఫీలింగ్స్ హర్ట్‌అయి ఉంటే తను క్షంతవ్యుణ్ణి అన్నాడు. ఇంకా కూడా హౌజ్‌లో నుండి మళ్లీ ఒకసారి చెప్పిస్తే బాగుంటుందని ఎవరో అంటే, మళ్లీ ఒకసారి కూడా క్షంతవ్యుణ్ణి అని చెప్పించడానికి నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. మళ్లీ చెప్పిస్తానని అన్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : ప్రెస్ మీట్‌లో చెప్పించండి. (మైక్ లేదు.)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : సరే. నో ప్రాబ్లం. మళ్లీ చెప్పిస్తాను. నిందాస్తుతి అనేది భాషలో ఒక అలంకారం. నింద ద్వారా స్తుతించడం కూడా భాషలో అలంకారం. దీనికి పెడ అర్థాలు తీయడం దుర దృష్టకరం. రాజకీయ కారణాలవల్ల ఆందోళనలు చేపట్టారనే విషయం ప్రజలందరికి తెలుసు అని ఒక తెలుగు పండితుడు ఒకాయన నాకు వ్రాసి ఇచ్చాడు. ఆయన చెప్పింది as it is గా కోట్ చేస్తున్నాను. ఇది నా కవిత్వం కాదు. భావం నాదే కానీ... అధ్యక్షా, ఎమ్.పి. గారే తనంతట తానుగా, He has offered for an enquiry సాంబయ్య గారితో మాట్లాడుతూ, మీరే దళిత వర్గాలకు సంబంధించిన నలుగురైదుగురు రండి అన్నారు. ఆ విధమైన యింక్వైరీ కావాలంటే, యింక్వైరీ చేయడానికి ఇబ్బంది లేదు. సభ ఏమైనా నిర్ణయించి మమ్మల్ని ఏదైనా హ్యూమన్‌రైట్స్ కమీషన్‌తో యింక్వైరీ చేయించమన్నా అభ్యంతరం లేదు. ఎస్.సి. కమీషన్‌తో యింక్వైరీ చెయించమన్నా అభ్యంతరం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : దళితనాయకుడని ఆయన్ని చెప్పవద్దు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : దాడి వీర భద్రరావు చెప్పింది కరెక్టు. అంబేద్కర్ గార్ని ఏదో దళిత నాయకుడని ఏ ఒక్కరూ అనుకోవడం లేదు. ఆయన భారత జాతికి నాయకుడు.ఇంత పెద్ద దేశం మనది. దాదాపు 17% ప్రపంచ జనాభా మన దేశంలో ఉందని అనుకొంటున్నారు. ఇటువంటి దేశంలో అన్ని రకాలుగానూ అన్ని వర్గాలను కలుపుకు పోయి, అందరికి సమాన న్యాయం జరిపించడానికి అత్యంత మూలమైన మన కాన్స్టిట్యూషన్ని వ్రాసిన మహనీయుడు. భారతరత్న బిరుదాంకితుడు ఆయన. అటువంటి అంబేద్కర్ గార్ని ఏదో ఒక్క వర్గానికి చెందిన నాయకుడని నేను అనుకోవడం లేదు. అందుకే ఎస్.సి. కమీషన్ కాకుండా, ముందు హ్యూమన్ రైట్స్ కమీషన్తో ఏమైనా యింక్వైరీ చేయిద్దామని అడిగాను. లేదూ, ఏదైనా జుడీషియల్ యింక్వైరీ వేయించడానికైనా నాకు అభ్యంతరం లేదు. మీరు హౌస్ యొక్క ఆలోచనా విధానానికి అద్దం పట్టే ఎటువంటి దీనికైనా సిద్ధమే. లేదూ, మా ప్రభాకరరావు గారు అడిగి నట్లు ఇంకొకసారి క్షమాపణ చెప్పించమన్నా దానికైనా అభ్యంతరం లేదు. కాబట్టి, సహృదయంతో అర్థం చేసుకొని, ఇందులో ఉన్న కుట్ర కేవలం ఒక రాజకీయ పార్టీ, ఆ రాజ కీయ పార్టీకి అధికారం పోయిందని వారికి ఉన్న బాధకంటే ఎక్కువ బాధపడుతూ చేశారు. మరొకటి ఈ టివి. వీరి ఈ కుట్రలను మటుకు అర్థం చేసుకోవాలని కోరుతూ, నేను సెలవు తీసుకొంటున్నాను.

(అంతరాయం)

మ. 1.10

వీరభద్ర రావు గారూ, ఇది కూడా ఇప్పుడే సూర్యారావు గారు హౌస్లో చెప్పారు. నిన్న ఈస్టు గోదావరి జిల్లాలో అక్కడా అక్కడా కొన్ని చోట్ల తనకు ధర్నాలూ అవీ ఎదురయ్యాయట. ఎదురైన ప్రతి చోటా తెలుగుదేశం కార్యకర్తలు, తను గుర్తు పట్టగలిగిన కార్యకర్తలే ధర్నాలు చేశారు గాని, దళితులూ, దళిత సంఘాలూ రియాక్టు కాలేదు అని. ఎందుకంటే, అక్కడున్న స్థానిక దళిత సంఘాలు అన్నీ, తనకు బాగా తెలుసు కాబట్టి, అక్కడ కేవలం తెలుగు దేశం పార్టీకి చెందిన వారే ముందుండి చేశారన్న విషయాన్ని కూడా మనవి చేశారు.

(అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: వీర భద్ర రావు గారూ మీరు ఉండండి. ఈ రోజు ఉదయం నుంచి ఇదే విషయం గురించి మాట్లాడుతున్నారు.

(అంతరాయం )

లీడరు మాట్లాడుతారు, మీరు మాట్లాడుతారు, ఇదేమిటి రఘునాథ రెడ్డీ?

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, వారే కొన్ని సజెషన్సు అడిగారు. అందువల్ల చెప్పడం జరుగుతోంది. సి.ఎమ్ గారు చెప్పినట్లు ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. వారు జాతి నాయకుడు కాదు. జాతీయ నాయకుడు. వారికి 'భారత రత్న' అన్న అవార్డు మేమే ఇచ్చాము. కాంగ్రెసు వారు ఇవ్వలేదు. వి.పి. సింగ్ గారి గవర్నమెంటులో అవార్డు ఇవ్వడం జరిగింది. ఇందులో టూ యాస్పెక్ట్స్ ఉన్నాయి. వారు ఏమన్నారంటే, ఇందిరమ్మ కమిటీలు ఏవైతే ఉన్నాయో వాటిని కమీషనరు ఏర్పాటు

చేశారని చెప్పారు. అందులో చిన్న మిస్సింగ్ గ్రీవియన్సును సి.ఎమ్. గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. వారు ఇచ్చిన జీవోలో కార్పొరేటర్ గాని, కౌన్సిలర్ గాని, సర్పంచ్ గాని ఆ కమిటీలలో ఎవరు ఉండాలన్నది తాను ప్రపోజల్సును ఎమ్‌డిఓకు పంపించాలి. వారు ఇంటర్నల్‌గా కలెక్టరుగారికి పంపించాల్సి ఉంటుంది. అందుకు గాను 15 రోజులు సమయం ఉంటుంది. ఆ విధంగా అది సకాలంలో పంపించకపోతే, కన్సర్న్ ఆఫీసరు సూ మోటో ఒక కమిటీని అపాయింట్ చేయవచ్చునని ఉంది. సో అది ఇక్కడ మిస్సింగ్ సార్. అందుచేత సాధారణంగా వారడిగిన తాలూకు ప్రతిపాదనలు మీరు తీసుకున్నారు కాదని అడుగుతూ ఉంటారు. దాని మీద ఆ విధంగా ప్రతిపాదనలు పంపవచ్చు, పంపక పోవచ్చు లేదా మార్చ వచ్చు, దానిని అమెండ్ చేయవచ్చు.

రెండవ విషయం , ఇది మీరే చెప్పారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని దురదృష్టవశాత్తూ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి అన్న మాట అన్నారు. పేపర్లలో కూడా ఇది వచ్చింది.

(అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : నో నో నో . వీరభద్ర రావు గారూ, పేపర్లలో వచ్చిన దానిని గురించి నేను మాట్లాడలేదు. నా స్టేట్‌మెంట్‌లో ఉన్న దానిని చూసి మాట్లాడాను. నేను పేపర్లో కోట్ చేసింది గాని, ఇంకో తెలుగు పండితుడు రాసి ఇచ్చాడని చదివింది కాని, I am confining to my statement. నా స్టేట్‌మెంట్ గురించే మీరు మాట్లాడండి. నా స్టేట్‌మెంట్‌లో ఏదైనా తప్పు ఉంటే మాట్లాడండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : మీరు చదివిన దాన్ని గురించే మళ్లీ రెఫర్ చేస్తున్నాను.

(అంతరాయం )

ఉండండి. సిఎమ్ గారు వింటున్నారు కదా? వినకూడదా? ఇది వారు ఏ ఉద్దేశ్యంతో అన్నారో తెలియదు. కవిత్వం ఎక్కువయి కావచ్చు. భాష వల్ల కావచ్చు. మొత్తం మీద రకరకాలుగా ఎక్సెస్ డైలాగ్సు వాడినందువల్ల కావచ్చు. అనాలని అన్నారో, అనకూడదని అన్నారో లేదో స్లిప్ ఆఫ్ టంగ్ అన్నారో గాని, ఏది ఏమైనా గానీ అనడం మాత్రం జరిగింది. అంబేద్కర్ మీద వ్యాఖ్యలు చేయడం మాత్రం కరెక్టు. అందులో ఏమాత్రం సందేహం లేదు. పేపర్స్ అన్నీ నిన్న మధ్యాహ్నం నుంచీ ఆల్ టీవీస్ ఈ విషయం రిపోర్టు చేశాయి. మీరు చెప్పినట్లు రెండు టీవీలేకాదు. అన్ని టీవీలూ దీనిని వార్తగా రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇది ఒక సెన్సేషనల్ న్యూస్ కింద రావడం జరుగుతోంది. రాష్ట్రంలోని దళిత సంఘాలన్నీ కూడా ఊరేగింపులూ అవీ చేస్తున్నాయి. దీనిని మీరు సీరియస్‌గా తీసుకోక తప్పదు. సీరియస్‌గా తీసుకున్నారు కాబట్టే మీరు ఆన్సర్ ఇచ్చారు. సీరియస్ మేటర్ కాబట్టే మీరు ఇక్కడ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. కాబట్టి, దీనిని ఏది ఏమైనా సీరియస్‌గా టేకప్ చేయవలసిన నెసెసిటీ ఉంది. ఎవరు పార్లమెంటు సభ్యుడు అయినా, శాసన సభ్యుడు అయినా, రాజ్యాంగాన్ని గానీ, జాతీయ జెండాను గానీ అవమానించినట్లు ఎవరు చేసినా వారు ఖచ్చితంగా రాజద్రోహ నేరానికి పాల్పడినట్లు లెక్క. అందులో ఏ మాత్రం సందేహం లేదు. సూ మోటోగా ఆయనపై కేసు నమోదు చేసి ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తర్వాత ఎంక్వయిరీ చేయవలసిన నెసెసిటీ ఉంది. అది ప్రభుత్వం బాధ్యత. సోనియా అనే ఆమె జెండాకు ఎదురుగా కాళ్లు పెట్టుకుని ఉంటేనే వారిని పనిష్ చేసేటువంటి పరిస్థితి ఈ రోజువచ్చింది.

బాధ్యత కలిగిన పార్లమెంట్ మెంబర్ అంబేద్కర్ గారిని ఈ విధంగా కామెంట్ చేస్తే , దురదృష్టవశాత్తూ అమలు పరుస్తున్నాయి. ప్రభుత్వాలు దురదృష్టవశాత్తూ అమలు పరుస్తున్నాయని చెబుతున్నారు. చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి ప్రభుత్వమే సూ మోటో చర్యలు తీసుకుంటుందా లేదా? లేదంటే, ఇది ఒక్కరికి సంబంధించిన విషయం కాదు. అన్ని రాజకీయ పార్టీలనూ కలిపి ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేస్తారా? చేయండి.

( అంతరాయం )

పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, ఈ రోజు విలువైన సమయం అంతా ఇతర అంశాలు చర్చించకుండా గడచి పోయింది. అంతకంటే సెన్సిటివ్ ఇష్యూ ప్రజలను నిజమైనటువంటి అర్థాల వైపు ప్రయాణం చేయించకపోతే, అపార్థాలు వస్తాయనే అంశంతోనే హౌస ప్రోసీడింగ్స్ జరపకుండా మనం బాధ్యతగా ఇక్కడ కూర్చున్నాము. మనం లేచి వెళ్లే ముందు ప్రభాకర్ గారు మాట్లాడిన మాటలను మీరు కూడా విన్నారు, వారు చాలా గట్టిగా , ఈ రోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో ఆయనకు కలిగిన అభిప్రాయం హౌస్‌లో చెప్పడం జరిగింది. He expressed his feelings. అలాగే కొంత మంది తెలిసో తెలియకో, లేక నిజమైన అర్థం వచ్చిందో, అపార్థం వచ్చిందో అది క్యారీ ఆన్ అయి స్టేట్‌మెంట్సు ఇస్తున్నారు. ఆంధ్ర దేశ ప్రజలకు, మొత్తం భారత దేశ ప్రజలకు. నాకు తెలిసినంతవరకూ they want clarity on this issue. ఇంకోటి , ఇది సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి every body wants to express their opinions. They want to know the truth.

(Interruptions from Treasury Benches)

నేను ఎవరినీ ఏమీ అనలేదు. అధ్యక్షా, నేను పొరపాటున కూడా ఆ మెంబర్‌ను గాని, మరొక మెంబర్‌ను గాని కించపరచే ఒక్క మాట కూడా వాడలేదు. మాట్లాడలేదు. నేను స్టేట్‌మెంట్ ప్రకారమే పోతున్నాను. వారికి ఏమర్థమైందోమరి.

సార్, ఇన్వర్టెడ్ కామాస్‌లో లాస్ట్ పేరా. వార్డు కమిటీలు ఏర్పాటు చేసే ఈఅధికారం కమీషనర్‌కు ఎక్కడిది అంటే దానికి నుం ఏమి చేస్తాం. అది మీ దురదృష్టం. అంబేద్కరు గారు వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయనకు ఆ అధికారం సంక్రమించింది. ఆయనకు అంటే బహుశా కమీషనరుకు అయిఉంటుంది. నా ఉద్దేశ్యం ఏమిటంటే, ఇది చమత్కారమా? అర్థం వచ్చిందా, అపార్థం వచ్చిందా అని కాదు.

మ.1.20

అది మీ దురదృష్టం అనే మాటను వాడటమే తప్పు. ఆ మాటవాడకుండా ఉంటే, ఇన్ని అపార్థాలకు దారితీసే పరిస్థితిలేదు ఆయనకు గౌరవంగానే ఉండేది, మనకూ గౌరవంగా ఉండేది. ప్రభాకర్‌రావుగారికి, మీకు, మాకు, దళిత సంఘాలకు బాధ కలిగేది కాదు. ప్రభుత్వానికి ఇంత సమయం వృధా అయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు తనకున్న అన్ని మార్గాలద్వారా దీన్ని కన్విన్స్ చేయటానికే ప్రయత్నం చేస్తున్నారు. నేనేమి కాదనటం లేదు. He has got every right కాంగ్రెస్

పార్టీగా, ఈ రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రిగా, తన పార్టీకి సంబంధించి డ్యామేజ్ జరుగుతూవుంటే అవాస్తవమైనదని ఆయన అనుకున్నది, నిజం నిరూపించడం కోసం ఆయన దెబ్బలాడటం తప్పుకాదు.

కాని, అంశం ఎందుకు వచ్చింది. అది మీ దురదృష్టం అనే మాట ఒక్కటి వాడకుండా, తతిమాది ఇన్వైటెడ్ కామాస్‌లో చదవండి, మంచి అర్థమే వస్తుంది. అసలు ఎవరిదో దురదృష్టమని ఎందుకు వాడాలి. కమీషనర్ గురించి వాడాల్సిన అవసరం లేదండి. లేకపోతే రాజ్యాంగ సృష్టికర్త అంబేత్కర్ గారి గుంరిచి కూడా వాడారని నేను అనుకోవడం లేదు. వాడాల్సిన అవసరం కూడా లేదు.

మిస్టర్ ఛైర్మన్‌ః నాగేశ్వరరావుగారు వారు ఇచ్చినటువంటి వివరణ ప్రకారం ముఖ్యమంత్రి గారిచ్చిన వివరణ ప్రకారం ఉద్దేశం, ఆ వర్డ్ ఒక్కటి తీసుకున్నారు. ఆ ఉద్దేశం లేదు ఇంటెన్షన్ లేదు, మెంబర్లు చెప్పారు, ఆ వ్యక్తి చెప్పారు, పార్లమెంట్ సభ్యుడిగా చెప్పారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ ఇంటెన్షన్ అది కాదని, ఆ వర్డ్‌ను పట్టుకోవద్దు అని.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, ఏ రాజకీయవేత్త అయినా, అందులో 25 నుండి 30 సంవత్సరాల అనుభవం ఉన్న వాళ్లు, పార్లమెంట్ శాసన సభ్యులైన వాళ్ళు ఇటువంటి రొంపిలోకి లాగబడతాడని నేను అనుకోను. Very next movement ఆయన్ను ఎవరో అడిగితే, అట్లానా, అర్థం అదికాదు అన్నాడు కాదా! అసలు పాయింట్ అది కాదండి. అవసరం లేని మాటను ఆయన వాడారు. అది మీ దురదృష్టం అని అనడం తప్పు. ఎవర్ని ఉద్దేశించి అన్నా దానివల్లనే, ఇవాళ్ల కాంప్లికేట్ అయ్యింది. ఎవరి దురదృష్టమైనా either for the Commissioner or for రాజ్యాంగ సృష్టకర్త or for the TDP elected representatives who have created trouble during that period.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్‌ః Adjournment motion ఆయన ఇచ్చారండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః Adjournment motion నేను యిచ్చానండి. I have reacted and given an Adjournment Motion.

మిస్టర్ ఛైర్మన్‌ః అందువల్లనే మిమ్మల్ని allow చేశాను, మిగతా వాళ్లను allow చేయడం లేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, అరుణ్‌కుమార్‌గారు ఏమిటి అనేది వదిలేయండి. అది మీ దురదృష్టం అనేమాట అభ్యంతరకరం ఎవరికాపాదిస్తారండి. అది వాడి ఉండాల్సినది కాదు. ఈ మాట అనవసరంగా ప్రయోగం చేసి ఇవ్వాళ ఈ ఊబిలోకి దిగారు.

దానితో ఏమైంది, now a big orbit of confrontation is coming. దీన తరువాత యిప్పుడు కుట్రలు, లేకపోతే ఆ కుట్ర ఫలితంగా ఈ ప్రచారం జరుగతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేనంటున్నాను, ఆయన స్థాయికి యివ్వాళే ఆ నిర్ణయానికి రావటం న్యాయం కాదు.

మన State Chief Minister he has got reputation, he won the elections చాలా responsible గా ఉండాల్సిన తరుణంలో. అందులో ఇంకో సంవత్సరంలో ఎన్నికలకు పోతూవున్న తరుణంలో, దీన్ని ఉపయోగించుకొని ఎవరో ఏదో చేస్తారు. మీ మాటను ఉపయోగించుకుంటారు, నా మాటను ఉపయోగించుకుంటారు, యితరుల మాటను ఉపయోగించుకుంటారు, after all politics లో జరిగేదే.

కాని మనమీ కుట్రపన్నాము, లేకపోతే పలానోడి కుట్ర పన్నుతున్నాడని దీనికి సమాధానంగా ఆయన చెప్పేది, ఇవాళ్ల చెప్పకుండా ఉంటే బాగుండేదని, నేను మనసావాచా భావిస్తున్నాను. ఆయన స్థాయికి గాని, ఇప్పుడు ఇది కాంప్లికేట్ అవటానికి, He has got every right to answer. నేను మంచి ఉద్దేశంతోనే చెపుతున్నాను. నేను అరుణ్‌కుమార్ గారికి ఏమి ఆపాదించడం లేదు. ఆ మాట అనకుండా ఉంటే చాలా నీట్‌గా ఉండేవారు. ఇవ్వాళ ఏ కాంటెక్స్ట్‌లో అన్నా, దానిని తలా ఒక మాట లాగుతూ ఉన్నాం. అది ఆ మాటను వాడినందుకు ఆయన ఈ అనవసరమైన దీనిలోకి వచ్చారు. క్షమించమని ప్రజలను కోరితే మంచిది. It is alright, ఇదేమో ఛీఫ్ మినిష్టర్ గారు, ఇతర అంశాలకి ఏదైనాగాని లాగబడింది గాదా! జూపూడి ప్రభాకర్‌రావు గారిని ఎవరు లాగబడ్డారు. నేను పేపర్‌లో చదివిన తరువాత ఎందుకు లాగబడ్డాను. యితర పేపర్‌లో కూడా వచ్చినాయి.

Whatever it is మనము బయట లేకపోతే అపార్థాలు, అర్థాలు వచ్చినా. దానిని ఇంకా పెద్దది చేయడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం లేదు. మనం దానిని సవ్యంగానే అర్థంచేసుకున్నాం. ఒకవేళ, If you are sincere and conscious గా ఈ మాట వాడి ఉంటే, కుట్రకు సబంధించి ఏదైనా జుడీషియరీ ఎంక్వారీ వేయండి. దీనికి సంబంధించిన అంశంలో నేను జూపూడిగారిని, రాజేశ్వరావుగారిని I have every confidence in them. వాళ్లు కాంగ్రెస్ అని వదిలేయండి.

అట్లే మళ్లీ ఇంకొక అంశం వస్తుంది, దళితులు కాబట్టి దళితులనే పంపించారని. వారినే ఎంక్వారీ చేయమనండి, అసలు ఈ హుమన్ రైట్స్ కమీషన్‌కి అన్–కండీనషనల్‌గా అప్పగించండి because they have got some responsibility on their part. దీని నుండి బయటపడటానికి ఏదైనా మార్గం కావాలనే అంశంతో ఉన్నారు. నిజయితీగా వెలుగులోకి రావాలనే అంశంతో ఉన్నారు కాబట్టి, some sort of enquiry should be conducted. నేను బయట ఉండే మాట్లాడుతున్నాను. ఈ రొంపిలోకి ఆయన వెళ్లకూడదనే మాట్లాడుతున్నాను. ఈ రొంపిలోకి ఛీఫ్ మినిష్టర్‌గారు కూడా వెళ్ల కూడదనే నేను మాట్లాడుతున్నాను.

ఈ అంశాన్ని ఇట్లాచేసి ఆ అంశానికి అవసరమని మీరు భావిస్తే, if you are sincere నా అభిప్రాయంగా నేను చెపుతున్నాను. ఆయన ఇప్పుడు కూడా వాడితే మంచిది కాదని అంటున్నాను. కాని, మన సభ్యులు జూపూడి ప్రభాకర్ రావు గారు ఇవాళ్ల మోర్నింగ్ కూడా 11.00 గంటలకు మాట్లాడుతూ అన్నాడు కాబట్టి. ఆయన్నీ, సభ్యులు భట్టి విక్రమార్క గారిని పంపండి. Those who want to dispel about all these things. సిన్సియర్‌గా ఎఫెక్ట్ పెట్టడానికి, లేకపోతే దళిత సంఘాల

లీడర్స్‌గాని, కారణాలు ఏవైనాగాని వారు కూడా carry on అయ్యారు. వాళ్లను కూడా ఇన్వాల్వ్ చేసి పెద్ద వ్యవహారంగా ఇది కాకుండా. ఆయనకు ఉద్దేశం లేదంటున్నారు కాబట్టి. నాకు సీక్వెన్స్‌కూడా అట్లే అనిపిస్తుంది.

ఈ మాట మాత్రం అన్నది, మళ్లీ, మళ్లీ ఉదహరించడం వల్ల అది మీ దురదృష్టం అనడం కాంటెక్స్ట్‌లో కూడా బాగా లేదు. ఆయన ఎందుకన్నాడో, ఇప్పుడు ఆయన దురదృష్టం. I think the Human Rights Commission have got some respect and regard in the society. Since you are offering to conduct some enquiry, I request you to kindly institute a judicial enquiry on this subject. ఇప్పుడు కూడా ఈ ఇన్వైటెడ్ కామాస్ పెట్టి ఇది చేశారు. అది కెరెక్ట్ కాదు. ప్రజలకు అపార్థాలు వస్తాయి. ఇప్పుడు కూడా దీని డిస్కషన్ తరువాత పోవడానికి ఈ రెండు మార్గాలు నాకు తోచినవి. I have every respect to the Hon'ble Members of Lok Sabha. మన మెంబర్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకొని, మీకు అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి శీతారాములుః అధ్యక్షా, మా పార్టీకి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః ఇది పార్టీ కాదండి. వాయిదా తీర్మానం ఇచ్చారు, వాళ్ల తరుపున వారు మాట్లాడారు. మీ తరపున మీరు మాట్లాడారు. పువ్వాడ నాగేశ్వరరావుగారి తరుపున ముగ్గురు ఇచ్చారు. I cannot give opportunity to each and everybody.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సలహాలు ఇచ్చారు, ఏరకమైన ఎంక్వాయిరీ వేయాలని అడిగారు, చెప్పారు. దానికి సమాధానాలు ముఖ్యమంత్రిగారి దగ్గర నుండి రాబడితే, ఈ సబ్జెక్ట్ ఇక్కడితో క్లోస్ అయిపోతుంది సార్.

మ.1.30

(అంతరాయం)

MR.CHAIRMAN;- I am not allowing anybody .

శ్రీ జూపూడి ప్రభాకర రావు:- అధ్యక్షా, ఇది రెండు కోట్ల దళితుల మనోభావాలను దెబ్బ తీస్తున్న అంశంగా మేం భావిస్తూ ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఒక సుధీర్ఘమైనటువంటి explanation జరిగిన విషయాన్ని రికార్డు పరంగా స్టేట్‌మెంటు ఇవ్వడం అనేది చాలా గొప్పతనంగా భావిస్తున్నాం. అన్నిటికన్నా ఉండవల్లి అరుణ్ కుమార్ గారు, MP గారు తాను పత్రికా ముఖంగా ఒకవేళ ఎవరైనా సరే అపార్థం చేసుకొని ఉంటే క్షంతవ్యుణ్ణి అని చెప్పిన విధానం మాకందరికీ తెలియదు . నిన్నా మొన్నా పేపర్సు క్యారీ చేసిన విధానం ఏమిటంటే ఈ దేశానికీ, రాష్ట్రానికి పట్టిన దురదృష్టం ఏమిటో కానీ Dr.Baba Saheb Ambedkar has become an excellent commodity in the market. ఎవరు ఏ సమయంలో ఎలా వాడుకుంటున్నారో అర్థం కావడం లేదు . రాత్రి కాకినాడలో అంబేద్కర్ గారి statue కి చెప్పుల దండ వేసి చెప్పు నెత్తిన పెట్టిన ఘటన కాకినాడ నుంచి మాల మహనాడు కార్యకర్తలు తెలియజేస్తున్నారు . అంబేద్కర్ అనే సరికి దళితులను చీల్చి చండాడి ఇష్టం వచ్చినట్లు చేసిన రాజకీయ పార్టీలు ఈ రోజు అంబేద్కర్ విగ్రహానికి పాలు పోసి కడుగుతున్నారంటే మేం ఏ విధంగా అర్థం చేసుకోవాలో మాకు అర్థం కావడం లేదు. చాలా బాధాకర హృదయంతో చెబుతున్నాను.

ఉండవల్లి అరుణ్ కుమార్ గారు పశ్చాత్తాపం కన్నా గొప్పది ఇంకొకటి లేదు కాబట్టి ఎవరైనా mis-understand చేసుకొని ఉంటే నన్ను క్షమించండి అని చెప్పి ఆయన ఢిల్లీ నుంచి లోక్‌సభ నుంచి ఒక పత్రికా సమావేశంగా చెప్ప గలిగితే ఏ కమీషన్ కూడా అవసరం లే దు. కమీషన్ అంటే మళ్లీ ఇంకొక దానికి lead చేస్తుంది కాబట్టి మళ్లీ పెడార్థాలు వస్తాయి, టైం తీసుకుంటుంది . ఇప్పటికే దళితులందరు కూడా దీని మీద రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారు . నేను కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కానిస్తున్నాను. ఉదయం నేను మాట్లాడిన విధానం మీకందరికీ స్పష్టంగా తెలుసు . కాంగ్రెస్ పార్టీలో ఉండి లోక్‌సభలో Dr.Baba Saheb Ambedkar ఇచ్చినటువంటి రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి ఈ విధంగా ఎందుకు మాట్లాడారు అని బాధ పడ్డాం. తర్వాత ఇది రాజకీయం చేయబడ్డది అని అనిపించినప్పుడు నిజంగా ఇలాంటివి జరగకూడదు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి సంబంధించినటువంటి అగ్రవర్ణ కులాలు కానీ ఇంకా ఇతర కులాలు కానీ ఎవరైనా సరే Dr.Baba Saheb Ambedkar ను అనవసరంగా వాడుకోవద్దని మాల మహానాడు తరపున రెండు కోట్ల దళితుల తరపున ఉండవల్లి అరుణ్ కుమారు గారు ఒక స్టేట్‌మెంటు ఇస్తే కూడా మంచిదని నేను భావిస్తున్నాను.

(అంతరాయం)

This is none of your business. ఒక మంచి సంప్రదాయాన్ని తప్పులు ఒప్పుకొని క్షమాపణలు చెప్పిన తర్వాత దాన్ని మళ్లీ రాద్ధాంతం చేయడం అది humanism అనిపించుకోదు . కానీ ఇదే విధంగా రాజకీయాలు చేయాలనుకుంటే మేం దళితులము కూడా ఖచ్చితంగా ప్రతివాదనలకు దిగాల్సిన పిరిస్థితి ఏర్పడుతుంది అని ఈ రాష్ట్రం నుండి మేం చెప్పదల్చుకున్నాము. మా sincere advice ఛైర్మన్‌గారి ద్వారా ఈ సభకు, ముఖ్యమంత్రిగారికి కూడా మా విన్నపం ఏమిటంటే ఆయన ఢిల్లీ నుంచి ఒక పత్రికా ప్రకటన ద్వారా నేను అలా అనలేదు అని అని వుంటే ఖచ్చితంగా దేశ వ్యాప్తంగా ప్రజలు క్షమాపణచెప్పగలిగితే చాలు అంతే గానీ కమీషన్ కూడా అవసరం లేదు అని నా అభిప్రాయం అధ్యక్షా. Thank you.

శ్రీ యం. బట్టి విక్రమార్క:- అధ్యక్షా, Dr. Baba Saheb Ambedkar గారు ఈ దేశంలో ఉన్నటువంటి కోట్లాది మంది దళితులకు, గిరిజనులకు మాత్రమే ఆరాధ్య దైవం కాదు. ఈ దేశంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులందరికీ కూడా ఆరాధ్య దైవం అని చెప్పి మనందరికీ తెలుసు. Dr.Baba Saheb Ambedkar గురించి ఈ దేశంలో ఉన్నటువంటి వారు ఎవరైనా సరే ఒక మామూలు వ్యక్తి అయినా, ఒక ప్రజాస్వామ్య వాదియైనా, ఒక పార్లమెంటు సభ్యుడు అయినా ఎవరైనా సరే అటువంటి మహోన్నత వ్యక్తి గురించి ఎవరైనా కించ పరిచే విధంగా మాట్లాడితే దాన్ని అందరూ ముక్త ఖంటంతో ఖండించవలసిన అవసరం ఉంది, దాంట్లో ఎటువంటి భిన్నాభిప్రాయాలు ఎవరికీ ఉండానికి అవకాశం లే దు. కాకపోతే ఇంత మహోన్నత దేశానికి ఇంత గొప్ప రాజ్యాంగాన్ని ఇచ్చినటువంటి Dr.Baba Saheb Ambedkar గారు చెప్పినటువంటి మాటల మీద, ఆ రాజ్యాంగం మీద ఏ మాత్రం మనందరికీ గౌరం ఉన్నా, ప్రేమ ఉన్నా గానీ ఆ రాజ్యాంగం ప్రకారమే ఎవరి మీదనైనా నింద వేసినప్పుడు అవతల వ్యక్తి వాదనను కూడా వినవలసిన అవసం ఉంది రాజ్యాంగం ప్రకారం. ఈరోజు తెలుగు దేశం పార్టీకి చెందినటువంటి కొంత మంది కార్పోరేటర్లు, ఆ పార్టీకి చెందినటువంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుడి మీద Dr.Baba Saheb Ambedkar గారి గురించి మాట్లాడుతూ ఉండవల్లి అరుణ్ కుమార్ గారు దురదృష్టవశాత్తు అనేటటువంటి మాట మాట్లాడుతూ

ఈ విధంగా వ్యాఖ్యానించారు. దీని మీద వెంటనే రాజ ద్రోహం నేరం క్రింద ఇతన్ని బుక్ చేయమని చెబుతున్నారు . మీరు చెప్పిన వాదన చాలా మంచిదే. కానీ అవతలి వాదన కూడా అదే రాజ్యాంగం ప్రకారం Dr. Baba Saheb Ambedkar ఇచ్చినటువంటి రాజ్యాంగం ప్రకారం వినవలసిన బాధ్యత హౌజ్‌లో మనందరికీ ఉన్నదని నేను భావిస్తున్నాను. ఆ రాజ్యాంగం ప్రకారం ఆ వాదనలు అవతల వ్యక్తి నిన్నటి నుంచి అయ్యో కుర్రో, మొర్రో నేను ఆ మాటలు అనలేదు, నా మాటలు వక్రీకరించారు ఇది చాలా దురదృష్టకరం. నేను చెప్పింది reference to the context వేరేగా ఉంది. దాన్ని అర్థం చేసుకోండి అని చెప్పి ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు చెబుతూనే ఉన్నారు. ఆ వాదనలు కూడా మీరు సానుకూలంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. కేవలం Dr.Baba Saheb Ambedkar గారిని లేకపోతే అంబేద్కర్ గారిని దేవుడిగా చూస్తున్న దళితులను ఒక ఓటు బ్యాంకుగా ఊహించుకొని మీరు దాన్ని బజారుకు తీసుకు వచ్చి మాట్లాడాలని అనుకుంటే రాజకీయ దురుద్దేశ్యంతో మాట్లాడుతున్నారు తప్ప నిజంగా Dr.Baba Saheb Ambedkar గారి మీద గౌరవం, ప్రేమ ఉంటే ఆ రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం అవతల వాదనను కూడా విని ఆ వాదన వారే చెబుతున్నారు నేను ఎక్కడైనా పొరపాటుగా మాట్లాడిన విషయం ఉంటే ఆ విషయాన్ని బయటకు తీసుకురావడం కోసం అక్కడ ఉన్నటువంటి కార్పోరేటర్లు కానీ లేకపోతే దానికి సంబంధించినటువంటి వ్యక్తులను ఎంత పెద్ద వాళ్లైనా మీరు బయటకు తీసుకు వచ్చి చూపించి దాంట్లో నేను తప్పుగా మాట్లాడితే నేను ఎటువంటి శిక్షకైనా అర్హుణ్నే అని అతను ఘంటాపదంగా చెబుతున్నాడు. దాన్ని స్వాగతించాల్సిన అవసరం ఉన్నది.

మ.1.40

అటువంటిది పోయి నీవు అన్నావు, నీమీద రాజద్రోహం నేరం పెట్టాల్సిందే, నీన్ను శిక్షించాల్సిందే అనేటటువంటి వాదన ....

(అంతరాయం)

నాకు కూడా ఆవేదన వుందమ్మా, మేము చెబుతాం, వినండి. ఉదాహరణకు దురదృష్టం, నీ దురదృష్టం అనేటటువంటి మాట ఎందుకు వచ్చిందంటే, బహుశా నేను రెండు, మూడు చోట్ల చదివాను దీని మీద. ఒకప్పుడు రాజమండ్రి మున్సిపాలిటిలో, ఇదే బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పుణ్యమా అంటూ కమిషనర్ అయినటువంటి ఒక దళిత ఉద్యోగి అక్కడ పని చేస్తున్నాడు. మీ దురహంకారంతో, అనేక సంవత్సరాలుగా మీ పార్టీ పుట్టిననాటి నుంచి దళితుల మీద దౌర్జన్యాలు చేస్తున్నారు, పెత్తనం చేస్తున్నారు. కారంచేడులో చేశారు, నీరుకొండలో చేశారు. పదిరి కుప్పం లో చేశారు. ఇంకా మీ పెత్తనం సాగదు. మీ దురదృష్టం . ఇంక మీ పెత్తనం సాగదు. బాబాసాహెబ్ అంబేద్కర్ వల్ల మా అదృష్టం ఇది, ఇంకా మీ పెత్తనం సాగదు, మీ దురదృష్టం అది, ఇది మా అదృష్టం, మా కమిషనర్ అదృష్టం అని ఆయన మాట్లాడారు. ఆ కంటెస్టును మీరు తెలుసుకోకుండా, ఇంకా ఆయన ఎట్లా మాట్లాడారు అని మాట్లాడడం తప్పు అది. ఒక విధంగా దయచేసి, definite గా అనేక సంవత్సరాలుగా దళితుల మీద పెత్తనం చేస్తూ, అరాచకాలు, అకృత్యాలు చేసినటువంటి వారికి బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్రాసినటువంటి రాజ్యాంగం వలన మా అదృష్టంగానే మేము భావిస్తున్నాం ఈ రోజు. మీకు అటువంటి ఆలోచన లేదు కాబట్టి అది definiteగా మీ దురదృష్టమే అది. దయచేసి ఒకవేళ reference to the context అనేటువంటి విషయాన్ని లోతుగా ఆలోచించకుండా ఆ విధంగా ఆ సభ్యుడి మీద మాట్లాడడం అది తప్పు. నిజంగా చాలా మందికి ఎవ్వరైనా ఇబ్బంది పెట్టినటువంటి

పరిస్థితుల్లో ఎవరన్న మాట్లాడినట్లున్నా, బావించినా గాని నేను క్షంతవున్ని, నేను క్షమాపణలు చెప్పటానికి సిద్ధంగా వున్నాను అని చెప్పినపుడు బాబా సాహెబ్ అంబేద్కర్ మీద ఏ మాత్రం గౌరవమున్న ఆయన బుద్దిస్టు, అహింసా వాది, క్షమా గుణం వుండాలని చెప్పినటువంటి మహోన్నత నాయకుడు బాబా సాహెబ్ అంబేద్కర్. ఆయన ముందుకు వచ్చి, పార్లమెంటులో బయటకి వచ్చి నన్ను క్షమించండి అని చెప్పినపుడు, దానిని మనసా, వాచ ఒప్పుకోవాలి. ఆ ఒప్పుకొని ఇంతటికి ఈ కార్యక్రమాన్ని ఆపు చేసి దళితులమీద, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి మీద వున్న గౌరవాన్ని చాటుకోవల్సిందిగా మీ అందరికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలా పెంచుకుంటూపోయి, బాబా సాహెబ్ అంబేద్కర్ ను, దళితుల్ని, బజారుకీడ్చొద్దని మీ అందరికి, సభాముఖంగా, సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: సీతారాములు, ఆయన ఆరోజు మీటింగులో వున్నాడంటా, వినండి చెప్పేది. నేను చెప్పాను మొదట్లోనే, I told you, I am not giving mike to any body except leader of the House. Adjournment motion move చేసినోళ్లకు ఇచ్చాను. తరువాత నాగేశ్వర రావు గారికి ఇచ్చాను. నేను వద్దంటే , లేదు నాకివ్వాల్సిందే అన్నప్పుడు, naturally I must go that side. వినండయ్యా. You can't dictate me like this.

(అంతరాయం)

MR. CHAIRMAN: Veerabhadra Rao garu, Now, I have to adjourn the House if interruption is going on like this.

(అంతరాయం)

MR. CHAIRMAN: The House is adjourned to meet again on tomorrow at 10.00 A.M.

(THE HOUSE ADJOURNED AT 1.45 P.M. TO MEET AGAIN ON 10.00 A.M. ON TUESDAY THE 26TH FEBRUARY, 2008.).

* * *